



# విజయభాను




విశాఖపట్నం, గురువారం 04-02-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 124 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# పనుల నాణ్యతలో ఎక్కడా రాజీపడొద్దు

## నాడు- నేడు, గోరుముద్దపై అధికారులతో సీఎం జగన్ సమీక్ష



అమరావతి : ప్రభుత్వ పాఠశాలల్లో మనబడి 'నాడు- నేడు' కార్యక్రమం రెండో విడతకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. 'నాడు- నేడు' కార్యక్రమంతోపాటు 'గోరుముద్ద'పై క్యాంపు కార్యాలయంలో బుధవారం సీఎం వైఎస్ జగన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నాడు - నేడు మొదటి విడతలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత సమర్ధవంతంగా రెండో విడత ప్రారంభించాలని సీఎం జగన్ ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీపడొద్దని అధికారులకు స్పష్టం చేశారు. రెండో విడత పనులను ఏప్రిల్ 15వ తేదీ నుంచి ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. డిసెంబర్ 31లోగా పనులు పూర్తిచేసేలా ప్రణాళిక వేసుకున్నట్లు వివరించారు. రెండో విడత కోసం సుమారు రూ.4,446 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. మొదటి విడత కోసం సుమారు రూ.3,700 కోట్లు ఖర్చు చేస్తున్నదని, పాఠశాలను బాగుకు ఒక్క ఏడాదిలో ఇంత డబ్బు ఖర్చు చేయడం చరిత్రలో ఎప్పుడూ జరగలేదని అధికారులు పేర్కొన్నారు.

పాఠశాల పునఃప్రారంభం, విద్యార్థుల హాజరుపై అధికారుల నుంచి సీఎం జగన్ వివరాలు కోరారు. పిల్లల హాజరుపై యాప్‌ను రూపొందించారా? లేదా? అని ప్రశ్నించగా ఫిబ్రవరి 15వ తేదీ నుంచి విద్యార్థుల హాజరుపై యాప్ ద్వారా వివరాలు సేకరిస్తామని అధికారులు బదులిచ్చారు. విద్యార్థులు గైర్హాజరయితే వారి తల్లిదండ్రులకు సందేశం వెళ్లాలని, రెండో రోజు నేరుగా వలంటీర్‌ను పంపి వివరాలు తెలుసుకోవాలని సీఎం సూచించారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వి.చినవీరభద్రుడు, సమగ్ర శిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెట్రిసెల్వి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు

**గోరుముద్దపై సమీక్ష**

అనంతరం 'జగనన్న గోరుముద్ద' కార్యక్రమంపై కూడా సీఎం జగన్ సమీక్షించారు. గోరుముద్ద, మధ్యాహ్న భోజన పథకం తరువాయి 2లో..

# లోక్‌సభలో వాయిదాల పర్వం



దిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు వాయిదా పడుతున్నాయి. రాజ్యసభ ప్రారంభం కాగానే రైతుల ఆందోళనపై విపక్షాలు ఆందోళనకు దిగాయి. సాగు చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. ఇప్పుడు లోక్‌సభలోనూ అదే ఘటన పునరావృతమైంది. ప్రతిపక్షాల నిరసనలతో సభ పలుమార్లు వాయిదా పడింది. సాయంత్రం 4 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు రైతుల ఆందోళన అంశాన్ని లేవనెత్తారు. వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాలంటూ వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. స్పీకర్ ఓంబిర్లా విజ్ఞప్తి చేస్తున్నా ఆందోళన చేయడంతో సభను 4.30 గంటలకు వాయిదా వేశారు. అయితే సభ తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా విపక్షాలు నిరసన సాగించాయి. సీట్లలో నుంచి లేచి సభ మధ్యలోకి వచ్చి నినాదాలు చేశారు. సభ్యులు తమ స్థానాల్లో కూర్చోవాలని స్పీకర్ వారించినా వారు వెనక్కి తగ్గలేదు. దీంతో సభను మళ్లీ వాయిదా వేశారు.

అంతకుముందు రాజ్యసభలోనూ రైతుల ఆందోళనపై ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. అయితే ఈ అంశంపై 15 గంటలు చర్చించేందుకు ప్రభుత్వం, విపక్షాల మధ్య అంగీకారం కుదిరింది. అయినప్పటికీ కొన్ని పార్టీల సభ్యులు నినాదాలు చేయడంతో ఛైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. ముగ్గురు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీలను ఒకరోజు పాటు సస్పెండ్ చేశారు.

## రోజుకో పంచాయతీని తెరపైకి తెస్తున్నారు

### టీడీపీపై మండిపడ్డ మంత్రి బొత్స సత్యనారాయణ



కర్నూలు: అధికార పార్టీపై నానా యాగీ చేస్తున్న విపక్ష నేతలు.. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రచారం చేసి లబ్ధిపొందాలని చూస్తున్నారని ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తరువాయి 2లో..


## రాష్ట్రంలో ఏదో జరిగిపోతోందని దుష్ప్రచారం చేయడం సరికాదు

### జీవీఎల్‌పై మండిపడ్డ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్



తాడేపల్లి: దేవాలయాలు కూల్చిన చరిత్ర టీడీపీ, బీజేపీలదేనని దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వంలో బీజేపీ నేత మాణిక్యాలరావు దేవాదాయ శాఖ మంత్రిగా ఉండగా, తరువాయి 2లో..

## ఏపీలో కొత్తగా 95 కరోనా కేసులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో 25,445 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 95 కేసులు నిర్ధారణ కాగా.. విశాఖలో ఒక్కరు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలో నమోదైన తరువాయి 2లో..

## ఏపీ పదోతరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

### రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్



అమరావతి: ఏపీ ప్రభుత్వం పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల చేసింది. జూన్ 7 నుంచి 16 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ తెలిపారు. అమరావతి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 7 పేపర్లుగా పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు.

కొవిడ్ కారణంగా కోల్పోయిన కాలాన్ని గాడిలో పెట్టేందుకు దశల వారీగా తరగతులు మొదలుపెట్టామని మంత్రి చెప్పారు. ఫిబ్రవరి 1 నుంచి అన్ని పాఠశాలలు యథాతథంగా పనిచేస్తున్నా యన్నారు. జూన్ 5 వరకు తరగతులు కొనసాగుతాయని వివరించారు. మే 3 నుంచి 15 వరకు 1-9 తరగతులకు పరీక్షలు తరువాయి 2లో..

## 73 కోట్లతో విజయనగరంలో ఈఎస్ఐ ఆస్పత్రి

### రాజ్యసభలో ఎంపీ విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ: విజయనగరంలో 73.68 కోట్ల రూపాయల వ్యయంతో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి కార్మిక బీమా సంస్థ (ఈఎస్ఐ) ఆమోదించినట్లు కార్మిక శాఖ తరువాయి 2లో..

## పలువురు ఐఏఎస్‌లు బదిలీలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్‌లకు బదిలీలు, పోస్టింగ్‌లు జరిగాయి. గుంటూరు కలెక్టర్‌గా వివేక్ యాదవ్ నియామకం అయ్యారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్‌గా రజిత్ భార్గవ్‌కు అదనపు బాధ్యతలు చేపట్టగా.. మున్సిపల్ శాఖ కమిషనర్ శ్రీలక్ష్మికి అదనపు బాధ్యతలను అప్పగించారు. అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీగా విజయ్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు చేపట్టారు.




# బెంగళూరులో యుద్ధ విమానాల విన్యాసాలు

### 'తేజస్' కొనుగోలుకు ఒప్పందం

### ఎయిర్‌షోను ప్రారంభించిన రాజ్‌నాథ్ సింగ్






బెంగళూరు: భారత రక్షణ రంగ సామర్థ్యాన్ని చాటిచెప్పే వైమానిక ప్రదర్శన కర్ణాటక రాజధాని బెంగళూరులో ప్రారంభమైంది. ఎయిరో ఇండియా ప్రదర్శనను కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి యడియూరప్ప పాల్గొన్నారు. నేటి నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఈ ప్రదర్శన జరగనుంది. ఈ సందర్భంగా రక్షణ మంత్రి మాట్లాడుతూ.. "కరోనా మహమ్మారి వేళ ఎయిరో షోలో అనేక దేశాలకు చెందిన సంస్థలు పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. ఈ ప్రదర్శనలో భౌతికంగా, వర్చువల్‌గా పాల్గొన్న సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. భారత రక్షణరంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద రక్షణ సామర్థ్యాన్ని పెంచడంలో భాగంగా వచ్చే 7-8 సంవత్సరాల్లో 130 బిలియన్ డాలర్లతో దళాలను ఆధునీకరించనున్నాం" అని తెలిపారు. కరోనా దృష్ట్యా ఈ సారి హైబ్రిడ్ ఎయిర్‌షోగా దీన్ని నిర్వహిస్తున్నారు. సాధారణ ప్రేక్షకులకు డిజిటల్ వేదికల ద్వారానే ఈ ప్రదర్శనను వీక్షించే వీలు కల్పించారు.

**సరిహద్దుల్లో సిద్ధంగా ఉన్నాం..**

లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా ప్రతిష్టంభన గురించి రాజ్‌నాథ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. భౌగోళిక సమగ్రతను కాపాడుకునేందుకు, దేశ ప్రజల రక్షణకు భారత్ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉందని అన్నారు. సరిహద్దుల్లో సైన్యం అప్రమత్తంగా ఉందని, ఎటువంటి దుస్సాహసాలకైనా గట్టిగా సమాధానం చెబుతామని అన్నారు.

**'తేజస్' కొనుగోలుకు ఒప్పందం**

ఈ సందర్భంగా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నుంచి 83 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు రూ.48వేల కోట్లతో కేంద్రం ఒప్పందం తరువాయి 2లో..

# సజావుగా ఎన్నికల నిర్వహణకు శిక్షణా కార్యక్రమాలు

## శిక్షణా కార్యక్రమ సమన్వయకర్త పి.రజనీకాంతారావు





శ్రీకాకుళం : సజావుగా ఎన్నికల నిర్వహణకు శిక్షణాకార్యక్రమాలు దోహదపడతాయని శిక్షణా కార్యక్రమ సమన్వయకర్త, విశ్రాంత సంయుక్త కలెక్టర్ పి.రజనీకాంతారావు పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయితీ సాధారణ ఎన్నికల నిర్వహణపై స్టేజ్ -2 ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారుల మాస్టర్ ట్రైనీలకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణపై ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా తెలుసు కోవాలన్నారు. మాస్టర్ ట్రైనీలు ట్రైనింగ్ క్లాసులు నిర్వహించి ఎన్నికల అధికారులకు ఎటు వంటి సందేహాలకు తావు లేకుండా పూర్తి స్థాయిలో శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఓటింగ్ సమయంలో అభ్యర్థి ఎపిక్ కార్డు తప్పని సరిగా తీసుకు వెళ్ళా లన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వంటి ఐడెంటీ కార్డులు వుండాలన్నారు. అభ్యర్థులు ప్రచారం నిమిత్తం ఖర్చు చేసే ఎన్నికల వ్యయాన్ని ఎలక్షన్ ఎక్స్పెండిచర్ లో బుక్ చేయాలన్నారు. ప్రచార నిమిత్తం ప్రైవేటు వ్యక్తుల అనుమతితో మాత్రమే ఇంటిపై జెండాలు కట్టడం, స్లోగన్స్ వ్రాయడం వంటివి చేయాలన్నారు. దీనికి అయిన ఖర్చును కూడా ఎన్నికల వ్యయం క్రింద బుక్ చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రతీ అంశం చాలా ముఖ్యమైనదన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతీ అంశంలోను తప్పక పాటించాలని, నిష్పక్షపాతంగా వ్యవహరించాలనీ తెలిపారు. కౌంటింగ్ సమయంలో స్టేషనరీ సామగ్రిని సిద్ధంగా వుంచు కోవాలన్నారు. కౌంటింగ్ ఏజెంటు, అభ్యర్థులను కౌంటింగ్ టేబుల్ వద్దకు అనుమతించవచ్చునని చెప్పారు. ముందుగా వార్డు మెంబర్ల కౌంటింగ్ జరగాలన్నారు. అనంతరం సర్పంచ్ ల బ్యాలట్ పేపర్ల కౌంటింగ్ చేయాలన్నారు. పి.ఓ.లు తప్పనిసరిగా డెయిరీని ఖచ్చితంగా నిర్వహించు కోవాలని తెలిపారు. ముందుగా చెల్లని ఓట్లను విడ గొట్టా లని, వాటిని వేరే బండిల్ లో చుట్టి ఒక దగ్గర వుంచాలని తెలిపారు. దీని వలన ఓట్ల లెక్కింపు త్వరతిగతిన పూర్తి అవుతుంద న్నారు. బ్యాలట్ పేపర్ వెనుక డిస్ట్రుబ్యూషన్ మార్క్, ప్రిసైడింగ్ ఆఫీ సరు సంతకం తప్పనిసరిగా వుండాలన్నారు. రి-కౌంటింగ్ అవస రమైతే ఏ విధంగా చేయాలి అనే విషయాన్ని వివరించారు. మాస్టర్ ట్రైనీలు ఈ అవగాహనా కార్యక్రమంలో చక్కగా అవగాహన పొందాలన్నారు. మాస్టర్ ట్రైనీలు తిరిగి ట్రైనింగ్ క్లాసులను నిర్వహించి శిక్షణ పొందే అధికారు లకు అన్ని విషయాలను క్షుణ్ణంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బి.శాంతి, బి.సీతారామ మూర్తి, ఎం.అప్పారావు, విజిలెన్స్ అధికారి ఆర్.వెంకట రమణ, మాస్టర్ ట్రైనీలు, తదితరులు హాజరైనారు.



*వార్డులో వున్న మార్కెట్ వార్డ్ న్యూ ప్రైమరీ హైస్కూల్ పక్కనున్న అంగన్వాడి స్కూల్ కి విశాఖ దక్షిణ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి అలుపన కనకరెడ్డి తన సొంత నిధులతో అంగన్వాడి స్కూల్ కి రెండు సీలింగ్ ఫ్యాన్లు, రెండు ట్యూబ్ లైట్లు తన వంతు సహాయంగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం.వరలక్ష్మి, అంగన్వాడి స్కూల్ టీచర్, పిల్లలు, తల్లిదండ్రులు, వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.*



*విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు లో శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాలు మేరకు 5వరోజైన వార్డులో వెలమపేట ప్రాంతంలో గడపగడపకు వెళ్లి సమస్యలపై ఆ వీధిలోవున్నా ప్రజలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకుంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు, కార్పొరేట్ అభ్యర్థి అలుపన కనకరెడ్డి. ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు. ఆదివిష్ణురెడ్డి, యాసీన్. మదీనా, తేజ, గణేష్, శ్రావణ్, నగేష్, కొత్తిమీర రాజు పాల్గొన్నారు.*

## మహా శివరాత్రి వేడుకలను జయప్రదం చేయండి



గాజువాక : ఉక్కు నిర్వాసిత కాలనీ అగనంపుడి కర్రివానిపాలెం (పెదమాదక శివారు) లోని వేయించేసివున్న శ్రీ శ్రీ శ్రీ సంతోషి ఉమా మహేశ్వర దేవాలయం ప్రాంగణంలో మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు, చైర్మెన్ దాసరి లక్ష్మి సన్యాసిరావు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. మహాశివరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ఈ వేడుకలకు అగనంపుడి పరిసర ప్రాంతాల నాయకులు, ప్రజలు వేడుకల విజయవంతానికి సహకరిం చాలని అయన కోరారు. ఈ సమావేశంలో కమిటీ ప్రతినిధులు జి ఆనంద్, లోచలి లక్ష్మి నాయుడు, బాతు అప్పారావు, వంగలి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విధానాల అమలు పైనే ప్రభుత్వాల విజయం ఆధారపడి ఉంటుంది



ములగాడ : విధానాల అమలు పైనే ప్రభుత్వాల విజయం ఆధారపడి ఉంటుందని ప్రభుత్వ పాలనా శాస్త్ర అధ్యాపకురాలు వై. అనసూయ దేవి అన్నారు. మల్కాపురం సెయింటే ఆన్స్ కళాశాలలో బి.ఎ. తృతీయ సంవత్సర విద్యార్థినులకు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగ ఆద్వర్యం లో నిర్వంహించిన "ప్రభుత్వ విధానం " అనే సదస్సులో ఆమె ముఖ్య వక్త గా ప్రసంగిస్తు- ప్రభుత్వ విధాన తయారీ లో ప్రజా ప్రతినిధులు , ఉద్యోగులు ,మేధావులు, మీడియా, రాజకీయ పార్టీలు , ప్రజా ఉద్యమాలు, ప్రజాభిప్రాయం , ప్రభావ వర్గాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు . ప్రజల ఆమోదం లేని ఏ విధానం విజయవంతం కాదని అన్నారు. కార్యాచరణ ప్రణాళిక తయారీ పైనే విదానాల విజయం అంచనా వేయవచ్చని అన్నారు . సదస్సుకు అధ్యక్షత వంహించిన ప్రభుత్వ పాలనా శాస్త్ర సీనియర్ అధ్యాపకురాలు జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విధానాలను పరోక్షంగా తయారు చేయడంలో , ప్రత్యక్షం అమలు చేయడంలో, విధనాల సమీక్షలో , ప్రజెక్టుల రూపకల్పనలో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తారని, అటువంటి ఉద్యోగులు చిత్తశుద్ధి, సేవా భావాలతో పని చేయాలని, అవినీతికి పాల్పడ కూడదని అన్నారు. ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఉద్యోగులు ప్రజా సేవ కులన్న మాట మరవకూడదని హితవు చెప్పారు. ఈ నాటి విద్యార్థులే రేపటి ఉద్యోగులని, వారు ఉద్యోగస్తులైన తరువాత ఆదర్శంగా, నీతి - నిజాయితీలతో పని చేయాలని అన్నారు. అనంతరం సౌజన్య, ఇందిరా ప్రియ , కృష్ణవేణి, అనూష , స్వాతి, తులసి, యమున తదితరులు ప్రభుత్వ విదానం పై , విధానాల మూల్యాంకన పద్ధతులపై, వ్యవసాయ - పారిశ్రామిక విధానాలపై ప్రసంగించారు. సదస్సులో ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు బాగ్యలక్ష్మి ప్రశంసా పత్రాలను అందజేసారు. వీరందరిని కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అభినందించారు.

## అరసవల్లి సూర్యనారాయణమూర్తి ఆలయ హెూమంలో పాల్గొన్న బీజేపీ నేత కరణంరెడ్డి నరసింగరావు జ్యోతి దంపతులు



గాజువాక: శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలో ప్రఖ్యాతగాంచిన శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయాన్ని మరియు 2 లక్షల యేళ్ల చరిత్ర గల శ్రీకూర్మం ఆలయాన్ని బీజేపి గాజువాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ కరణంరెడ్డి. నరసింగరావు కుటుంబ సమేతంగా జ్యోతి, సాహితి, చిరు వెల్లి హెూమం పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ బీజేపి సీనియర్ నాయకులు శ్రీ రాగవయ్య ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం 100 మంది వేధ పండితులతో శాస్త్రోత్తంగా గత 12 రోజులుగా జరుగుతున్న మహా హెూమంలో , ఈరోజు చివరిరోజున పూర్ణాహుతి లో పాల్గొన్నట్లు తెలిపారు. తమతో పాటు ప్రముఖ వ్యాపార వేత్త శ్రీ మేడిశెట్టి. రాజు దంపతులము కూడా పాల్గొన్నారని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## బెంగళూరులో యుద్ధ విమానాల విన్యాసాలు

చేసుకుంది. రాజ్‌నాథ్ సమక్షంలో రక్షణశాఖ, హాల్ అధికారులు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ యుద్ధ విమానాల ఒప్పందానికి గత నెల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీనిపై రాజ్‌నాథ్ హర్షం వ్యక్తం చేశారు. రక్షణ రంగ చరిత్రలో ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద 'మేకిన్ ఇండియా' రక్షణ ఒప్పందం కానుందని అన్నారు.

దేశ, విదేశీ సమ్మేళనం..

ఈసారి ప్రదర్శనలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 601 సంస్థలు తమ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించనున్నాయి. ఆద్యంతం ఆసక్తి కలిగించే రఫేల్ జెట్, అమెరికా అపాచి హెలికాప్టర్లు భారతీయ సైన్యం తరఫున విన్యాసాలు చేయనున్నాయి. అమెరికాకు చెందిన బి-1బి లాన్సర్ సూపర్‌సానిక్ బాంబర్ ఈ ప్రదర్శనలో కనువిందు చేస్తోంది.

## 73 కోట్లతో విజయనగరంలో ఈఎస్ఐ ఆస్పత్రి

మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ వెల్లడించారు. వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ మేరకు బుధవారం రాతపూర్వక సమాధానమిచ్చారు. ఈ ఆస్పత్రిలో ప్రాథమిక వైద్య సేవలతోపాటు ఔట్ పేషెంట్, ఇన్ పేషంట్లకు ప్రత్యేక వైద్య సదుపాయాలను కల్పించబోతున్నట్లు వెల్లడించారు. ఎమర్జెన్సీ సర్వీసులు, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, డయాగ్నోస్టిక్స్ సేవలు, మందుల పంపిణీతో వంటి సకల సదుపాయాలను అందుబాటులోకి తీసురానున్నట్లు తెలిపారు. అదే విధంగా.. ఈ ఆస్పత్రిలో ఆయుష్ కింద కూడా రోగులకు సేవలు అందిస్తారని చెప్పారు. ఆస్పత్రి నిర్మాణాన్ని 2023 నాటికల్లా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

గృహ రుణాల వడ్డీపై సబ్సిడీ పథకం పొడిగింపు

మధ్య తరగతి ప్రజలు తమ సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు ప్రవేశపెట్టిన గృహ రుణాల వడ్డీపై సబ్సిడీ చెల్లింపు పథకం (సీఎల్ఎస్ఎస్)ను ఈ ఏడాది మార్చి 31 వరకు పొడిగించినట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. రాజ్యసభలో బుధవారం వఘెస్సార్ సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద అర్హులైన మధ్య తరగతి ప్రజలు గృహ రుణాలపై వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం సబ్సిడీ రూపంలో చెల్లిస్తుందని అన్నారు.

అదే విధంగా అర్హులైన లబ్ధిదారులు రుణం పొందిన వెంటనే వడ్డీ మొత్తాన్ని వారి అకౌంట్ ద్వారా రుణం తీసుకున్న సంస్థలకు ప్రభుత్వం బదలాయిస్తుందని తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్ కింద గృహ రుణాలపై వడ్డీ సబ్సిడీ పథకాన్ని గత ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు పొడిగించినట్లు మంత్రి తెలిపారు. 2020-21 మధ్యకాలంలో ఈ పథకం కింద 1.67 లక్షల మంది లబ్ది పొందారు. పథకం ప్రారంభిన నాటి నుంచి ఇప్పటి వరకు 4.93 లక్షల మంది ప్రయోజనం పొందారని మంత్రి చెప్పారు.

## పనుల నాణ్యతలో ఎక్కడా రాజీపడొద్దు

పక్కాగా అమలు చేయాలని, నాణ్యత విషయంలో రాజీపడొద్దని అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో టాయిలెట్ల నిర్వహణపై కూడా సీఎం సమీక్షించారు. టాయిలెట్ల నిర్వహణకు సులభ్ ఇంటర్నేషనల్‌తో అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. నిర్వహణ కోసం దాదాపు 49 వేల మంది సిబ్బంది అవసరమని, టాయిలెట్ల నిర్వహణపై ఎస్ఓపీ టాయిలెట్ నిర్వహణ సిబ్బందికి సులభ్ ఇంటర్నేషనల్ శిక్షణ ఇస్తుందని సీఎం జగన్ అధికారులకు వివరించారు.

## ఏపీ పదోతరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

నిర్వహిస్తా మన్నారు. జులై 1 నుంచి కొత్త విద్యా సంవత్సరం మొదలు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆదిమూలపు సురేశ్ చెప్పారు.

**పదోతరగతి పరీక్షల షెడ్యూల్**

| తేదీ | పరీక్ష |
|---|---|
| 07.06.2021 | ఫస్ట్ లాంగ్వేజ్ (గ్రూప్ ఏ) |
| | ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ 1 (కాంపోజిట్ కోర్సు) |
| 08.06.2021 | సెకెండ్ లాంగ్వేజ్ |
| 09.06.2021 | ఇంగ్లీష్ |
| 10.06.2021 | మ్యాథమెటిక్స్ |
| 11.06.2021 | ఫిజికల్ సైన్స్ |
| 12.06.2021 | బయోలాజికల్ సైన్స్ |
| 14.06.2021 | సోషల్ స్టడీస్ |
| 15.06.2021 | ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్2 (కాంపోజిట్ కోర్సు) |
| | ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 1 (సంస్కృతం, అరబిక్, పర్షియన్) |
| 16.06.2021 | ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 2 (సంస్కృతం, అరబిక్, పర్షియన్) |
| | ఎస్ఎస్‌సీ ఒకేషనల్ కోర్సు (థియరీ) |

## రోజుకో పంచాయతీని తెరపైకి తెస్తున్నారు

మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల సమరంపై కర్నూలు పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఎలాగూ ఓడిపోతామని తెలిసిన టీడీపీ నేతలు రోజుకో పంచాయతీని తెరపైకి తెస్తున్నారని ధ్వజమెత్తారు. నందికొట్కూర్ వైఎస్సార్‌సీపీ విభేదాలపై స్పందించిన మంత్రి .. పంచాయతీ ఎన్నికల్లో టికెట్ల కోసం వైఎస్సార్‌సీపీ నేతల మధ్య తీవ్ర పోటీ ఉండటంతో అక్కడక్కడా కొన్ని ఇబ్బందులు సహజమేనని పేర్కొన్నారు.

ఇది తమ అంతర్గత వ్యవహారమని, త్వరలో అన్నీ సర్దుకుంటాయని ఆయన వెల్లడించారు. ప్రతిపక్షానికి లబ్ధి చేకూరే ఎలాంటి పొరపాట్లకు ఆస్కారమివ్వమని స్పష్టం చేశారు. ఎంపీటీసీలు ఏకగ్రీవమైన ప్రాంతాల్లోని ఎంపీడీవోలను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ చీఫ్ సెక్రెటరీకి లేఖ రాయడాన్ని ఆయన తప్పుపట్టారు. ఇది దారుణమని, అసంబద్ధమని పేర్కొన్నారు. సర్పంచ్ అభ్యర్థి చనిపోతే ఎన్నికల కమిషనర్ సంఘటన స్థలానికి వెళ్లడం అనేది మొదటిసారిగా చూస్తున్నానన్నారు. టీడీపీ నేతల తీరు చూస్తుంటే సునీల్ గవాస్కర్ ఇండియా క్రికెట్ టీం కెప్టెన్ గా ఉన్నప్పుడు పరిస్థితి గుర్తుకొస్తుందని ఎద్దేవా చేశారు.

## ఏపీలో కొత్తగా 95 కరోనా కేసులు

మొత్తం కేసుల సంఖ్య 8,88,099కి చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 7,157 మంది బాధితులు మృతి చెందారు. ఒక్కరోజు వ్యవధిలో రాష్ట్రంలో 129 మంది పూర్తిగా కోలుకోగా.. ఇప్పటివరకు రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 8,79,780కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 1,162 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 1,32,14,548 కరోనా సాంపుల్స్‌ని పరీక్షించినట్లు ఆరోగ్య శాఖ బులెటిన్‌లో వెల్లడించింది.

## రాష్ట్రంలో ఏదో జరిగిపోతోందని దుష్ప్రచారం చేయడం సరికాదు

40కిపైగా దేవాలయాలను కూల్చివేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విగ్రహాలను చెత్త బండిలో తరలించిన చరిత్ర టీడీపీ, బీజేపీలదేనని ధ్వజమెత్తారు. బుధవారం వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏదో జరిగిపోతోందని టీడీపీ, బీజేపీ నేతలు కూడగట్టుకొని దేశవ్యాప్తంగా దుశ్ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

బడ్జెట్ సమావేశాల సందర్భంగా బీజేపీ నేత జీవీఎల్ నరసింహారావు చేసిన వ్యాఖ్యలని ఆయన తప్పుపట్టారు. రాజ్యసభలో జీవీఎల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏదో జరిగిపోతోందని దుశ్ప్రచారం చేయడం సరికాదన్నారు. టీడీపీ, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంలో 40 దేవాలయాలు కూల్చేసినప్పుడు జీవీఎల్ ఎక్కడున్నారన్నారని నిలదీశారు. ఆలయాలపై దాడుల ఘటనలపై సిట్ దర్యాప్తులో ఒక్కో నివేదిక బయటికొస్తుంటే టీడీపీ, బీజేపీ నేతలు భయంతో వణికిపోతున్నారన్నారు. బీజేపీ నేతలు కూడా కొన్ని సంఘటనల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారని ఆరోపించారు. అంతర్వేది ఘటనపై సీబీఐ దర్యాప్తుకు సిఫార్సు చేసినా, ఇంత వరకు కేంద్రం ప్రభుత్వం స్పందించలేదని, దీనికి జీవీఎల్ ఏమని సమాధానం చెప్తాడని నిలదీశారు. రాజమండ్రిలో అర్చకునికి డబ్బులిచ్చి విగ్రహాన్ని ధ్వంసం చేయించింది టీడీపీ కాదా అని ప్రశ్నించారు. దీనిపై బీజేపీ స్పందించకపోవటాన్ని ఆయన తప్పుపట్టారు. ఏపీకి రావాల్సిన నిధుల గురించి జీవీఎల్ ఏరోజైనా రాజ్యసభలో మాట్లాడారా అని నిలదీశారు. టీడీపీ ఎంపీలు అమిత్ షా అపాయింట్‌మెంట్ కోరడంపై ఆయన స్పందిస్తూ.. చంద్రబాబుది.. అందితే జుట్టు, అందక పోతే కాళ్లు పట్టుకునే రకమని విమర్శించారు. రాష్ట్రంలో గుడులను కూల్చిన చరిత్ర టీడీపీ, బీజేపీలదైతే.. గుడులను నిర్మిస్తున్న ఘనత వైఎస్సార్సీపీదేనని స్పష్టం చేశారు. అంతర్వేది రథాన్ని 1.20 కోట్లతో త్వరితగతిన నిర్మించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రామతీర్థం విగ్రహాల కోసం అశోక్ గజపతిరాజు విరాళం పంపారని, ఆ విరాళాన్ని విగ్రహాల కోసం మాత్రమే వినియోగించాలని మెలిక పెట్టడంతో ఆయన చెక్‌ను వెనక్కు పంపామని పేర్కొన్నారు.

### ఉత్సాహభరితంగా
# ఫుట్‌బాల్ క్రీడా పోటీలు నిర్వహణ



అతిథులతో ఫుట్ బాల్ క్రీడాకారులు

విశాఖపట్నం : విశాఖపట్నం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో ఉత్సాహభరితంగా ఫుట్బాల్ పోటీలు నిర్వహించబడ్డాయి పూసపాటి ఆనంద గజపతి రాజు పేరున స్మారక క్రీడ పోటీలను స్టార్ ఫ్లెక్స్ ఫుట్బాల్ క్లబ్ పోటీలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహరాణిపేట పట్టణ పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. సోమశేఖర్ హాజర య్యారు. అనంతరం ఆయన క్రీడాకారు లను ఉద్దేశించి మాట్లా డుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు ప్రతి క్రీడాకారుడు ఉత్తమ క్రీడాకారుడిగా రాణించాలన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ నగర శాఖ అధ్యక్షులు పి ఎల్ కె మూర్తి మాట్లాడుతూ క్రీడల వల్ల క్రీడాకారుడికి సంపూర్ణ ఆరోగ్యం కలగడమే కాకుండా దేహ దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. యూత్ హాస్టల్ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ అద్యక్షులు సిహెచ్. శ్రీనివాసప్రసాద్ గౌరవ అతిథి గా పాల్గొన్నారు. ఉత్సాహభరితంగా జరిగిన ఈ క్రీడా పోటీల్లో చివరి దశలో విజయనగరానికి చెందిన రైజింగ్ స్టార్ విన్నర్స్ గాను, కొమ్మాది కి చెందిన విజ్జు ఫౌండేషన్ రన్నర్స్ నిలిచారు విజయనగరం జట్టు స్కోరర్ ఆర్ ఉదయ్ గోల్ చేయగా విజయనగరం జట్టు విజేతగా నిలిచింది. కార్య క్రమంలో క్రీడా పోటీల నిర్వాహకులు త్రినాధ రావు, సన్నీ, రామ కృష్ణ, ఇంటర్ నేషనల్ ఫుట్ బాల్ ఆటగాడు పి.కొండలరావురావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎస్.ఓ.ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

- రాబోయే రోజుల్లో సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తా
- ఏపీ ఎంఎస్ఓ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చెలికాని చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక



విశాఖపట్నం : ఏపీ ఎంఎస్ఓ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విన్ శాట్ డిజిటల్ నెట్ వర్క్ అధినేత చెలికాని చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఫెడరేషన్ అధ్యక్షుడు కె. సూర్య నారాయణరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. తమ ఎన్నికకు సహకరించిన ఎం ఎస్ వో లకు చెలికాని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. సమాఖ్య సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎం. ఎస్. ఓ. ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి కృషి చేస్తానని తెలియజేశారు. రాబోయే రోజుల్లో సభ్యుల సంక్షేమానికి సమాఖ్య పాటుపడు తుందని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ 1992 లో కేబుల్ ఆపరేటర్ గా కేబుల్ టివి రంగంలోకి ప్రవేశించి 1995 లో కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ లో కీలక వ్యక్తిగా ఎదిగారు అనంతరం 1997 నుంచి మల్టీ సిగ్నెల్ ఆపరేటర్ (ఎంఎస్వో)గా 2006 లో విశాఖపట్నం కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్య క్షుడిగా 2012 నుంచి ఇండిపెండెంట్ మల్టీ సిగ్నల్ ఆపరేటర్ గా 2016నుంచి ఎపి స్టేట్ ఎమ్మెస్వో అసోసియేషన్ అడ్వైజరీ కమిటీ మెంబర్ గా కొనసాగుతూ కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ ఏడాది సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్ ఎన్నిక కావడం పట్ల విశాఖ లోకల్ కేబుల్ ఆపరేటర్లు హర్షం వ్యక్తం చేశారు.

# 74వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక: 74వ వార్డులో పలు అభివృద్ధి పనులకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేశారు. బుధవారం 74వ వార్డులో సిద్దేశ్వరం, దయల్ నగర్, టిజిఆర్ నగర్ లో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డులో శిథిలావస్థకు చేరిన డ్రైన్స్, రోడ్లు, కాలువలు మరమ్మతులకి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. తొందరగా పనులు పూర్తి చెయ్యాలని అధికారులకి ఆదేశాలు ఇచ్చామని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి తిప్పల వంశీ రెడ్డి, జీవీఎంసీ అధికారులు, వైసీపీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



**అల్లిపురం కర్ణాల వీధికి చెందిన బంగారయ్య అనే వ్యక్తికి పక్షపాతం రావడం మరియు ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో మందుల ఖర్చుల నిమిత్తం రూ.3500 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 32వవార్డు టీడీపీ అధ్యక్షులు అల్లిపిల్లి అప్పారావు (జగ్గ), వీధి మహిళలు పాల్గొన్నారు. నాకు అన్ని విధాలుగా సహకరిస్తున్న 32వవార్డు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు.**



**31వ వార్డులో బుధవారం గాజుల వీధి ప్రాంతంలో వార్డు టీడీపీ అభ్యర్థి వానపల్లి రవికుమార్ వార్డు పర్యటన లో భాగంగా వీధిలో ఉన్న సమస్యల పై ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు జివియంసి అధికారులకు తెలియపరచి సత్వరమే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉదయం 6 గంటలకు వచ్చి మా సమస్యల పరిష్కారం కోసం రవికుమార్ రావటం మాకు సంతోషాన్ని కలిగించింది అని స్థానిక ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు సారిపల్లి మహేష్, రవి, వెంకీ, వరలక్ష్మి, లక్ష్మి, భారతి, కనకమ్మ, భారతి, బాలాజీ, రాధా, స్థానికులు పాల్గొన్నారు.**

## దివ్యాంగులు ఉన్న రేషన్ కార్డులో వ్యక్తులచే ఓటు వేయించే అవకాశం కల్పించాలి

అచ్యుతాపురం : ఓటు వేయలేని దివ్యాంగుల ఉన్న రేషన్ కార్డులో కుటుంబ సభ్యులచే వారు చెప్పిన విధంగా ఓటు వేయించే అవకాశం కల్పించాలని శ్రీ స్వామి వివేకానంద అసోసియేషన్ అధ్యక్షులు మేరుగు నూకరాజు కొరారు. మంగళ వారం మండల కార్యాలయంలో ఎఒ కృష్ణ కు ఆయన సంఘ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. స్థానిక ఎన్నికల సందర్భంగా మండలంలో 34 పంచాయతీలలో అంధత్వం, చెవిటి, మూగ, మానసిక దివ్యాంగులు, వృద్ధులు ఉన్న రేషన్ కార్డులో కుటుంబ సభ్యులచే వారు చెప్పిన విధంగా ఓటు వేయించే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేరుగు సన్యాసిరావు, ఎరిపల్లి మహాలక్ష్మి, ఎరిపల్లి ముత్యాలు, యజ్జల ఎర్రయ్య తదితరులు ఉన్నారు.

## రిటర్నింగ్ అధికారుల నియామకం

కొయ్యూరు : మండలంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించారు. రింతాడ బాలికల పాఠశాల గ్రేడ్-2 హెచ్ఎం కె.రాజలక్ష్మిని బాలారం క్లస్టర్‌కు ఆర్వీనగర్‌కు చెందిన రమాదేవిని డౌనూరు క్లస్టర్‌కు, వంగసారా పిజి హెచ్ఎం వై.చిన్నయ్యపడాల్‌ను కొయ్యూరు క్లస్టర్‌కు చింతపల్లి డిగ్రీ కళాశాల అధ్యాపకుడు బి.రత్నప్రకాష్‌ను పి.మాకవరానికి, అదే కళాశాలకు చెందిన పి.స్వామినాయుడును ఆర్.కొత్తూరుకు, అధ్యాపకుడు వై.వెంకట రావును రాజేంద్రపాలేనికి, సిహెచ్.గోపినాధ్‌ను రావణాపల్లికి, పెదబరడ హెచ్ఎం పి.బాలన్నను శరభన్నపాలెం క్లస్టర్‌కు, చింతపల్లి సిఏహెచ్ పాఠశాల హెచ్ఎం జేవి కొండలరావును వై.రామవరం క్లస్టర్‌కు నియమించారు. మరో హెచ్ఎం రామప్రసాద్‌ను రిజర్వ్‌లో ఉంచారు. వారికి సహాయకు లుగా ఏఆర్ఒలను నియమించారు.

## మాకవరపాలెం టీడీపీ అభ్యర్థి, వార్డు మెంబర్ల నామినేషన్లు



నామినేషన్ వేస్తున్న టీడీపీ అభ్యర్థులు

మాకవరపాలెం : మాకవరపాలెం టీడీపీ సర్పంచ్ అభ్యర్థి అల్లం పల్లి శిరీషరాణి, వార్డు మెంబర్ అభ్యర్థి లాలం లక్ష్మణ్‌కుమార్‌లు బుధవారం సచివాలయంలో నామినేషన్ల ను దాఖలు చేశారు. వీరితోపాటు మరి కొంతమంది వార్డు మెంబర్లకు నామినేషన్లు వేశారు.

### స్టార్ ఫ్లెక్సీ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
## ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహణ



విశాఖపట్నం : స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఆయన జయంతి వేడుకల్లో భాగంగా స్టార్ ఫ్లెక్సీ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా బుధవారం జరుగుతున్న లీగ్ మ్యాచ్ లకు ముఖ్య అతిథులుగా గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వైసీపీ లీడర్ కొణతాల శ్రీనివాస్ ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కంటి ముచ్చు తాతారావు పాల్గొని ప్లేయర్స్ కి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ నెల 7వ తేదీన టోర్నమెంట్ జరుగుతున్న స్టేడియంలోనే విజేతలకు నగదు బహుమతి ట్రోఫీని అందజేస్తారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సన్నీ బాబు కొండలరావు రమణ తదితరులు పాల్గొన్నారు.జిల్లా మంత్రివర్యులు చేతుల మీదుగా బహు మతులు అందచేయడం జరుగుతుంది.

# అంబేడ్కర్ విగ్రహానికి చెప్పులదండతో అవమానపర్చిన వారిని
## కఠినంగా శిక్షించాలి : గాజువాక వైకాపా దళిత నేతలు



గాజువాక: పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి వద్ద రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండతో అవమానపరిచిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని గాజువాక వైకాపా దళిత నేతలు కోరారు. జరిగిన సంఘటన పై స్పందిస్తూ వైకాపా దళిత నేతలు చినగంట్యాడ 100 అడుగుల రోడ్డు వద్ద నున్న అంబెడ్కర్ విగ్రహం వద్ద బుధవారం ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహనికి పూలు మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపుడి పరదేశి మాట్లాడు తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాం గంలో పొందుపరిచి హక్కులన్నీ అన్ని కులాలు అన్ని మతాలు ఉపయోగపడే విధంగా ఉన్నాయని, కానీ కొంతమంది దుర్మా ర్గులు అంబేద్కర్ అవమాన పరుస్తూ, అంబేద్కర్ విగ్రహాలకు చెప్పుల దండ వేయడం దుర్మార్గపు చర్య పిరికిపంద చర్య అని పరదేశి అన్నారు. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా కఠినంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్య క్రమం లో మస్తాన్‌అప్ప గంట్యాడ గురుమూర్తి, రోజా రాణి, గాలి శ్రీనివాస్, శ్రీదేవి, పాము రామశాస్త్రి, ములకలపల్లి వెంకటేష్, యోహన్, ఆలీ, టికేటి శ్రీను, పెద్దాడ రాములు, కొత్తలంక సూరిబాబు, కాకినాడ పెంట రావు,సూరి, తదితర పాల్గొన్నారు.

# కాలేయ మార్పిడి రోగి మనుగడ రేటులో రేలా ఆస్పత్రి కొత్త ప్రపంచ ప్రమాణాన్ని నెలకొల్పింది

**ప్రపంచవ్యాప్తంగా రోగి మనుగడ రేటు సగటున 90% వుండగా, రేలా హాస్పిటల్ లో రోగి మనుగడ రేటు 99.2%గా ఉంది.**




విశాఖపట్నం : కోవిడ్ మహమ్మారి ప్రారంభమైననాటి నుంచి కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించిన రోగుల్లో మనుగడ రేటుతో చెన్నైలోని క్రోంపేటలో వున్న మల్టీ స్పెషాలిటీ క్వాటర్నరీ కేర్ హాస్పిటల్ అయిన రెలా హాస్పిటల్, నిజంగా గణనీయమైన కొత్త అంతర్జాతీయ మైలురాయిని అందుకుంది. ప్రపంచంలో అతిపెద్ద లివర్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో ఒకదాన్ని కలిగిన దానిగా గుర్తింపు పొందిన రేలా హాస్పిటల్, చిన్నపిల్లల, వయోజనుల కాలేయ మార్పిడి చికిత్సల్లో క్లినికల్ ఇన్నోవేషన్ల విషయంలో ముందుంది. శస్త్రచికిత్సల్లో 99.2% శాతం ఫలితాలు సాధించడం అన్నది దీని ఉత్కృష్ట స్థానానికి తార్కా ణం. నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ (ఎన్ సిబిఐ నివేదిక) ప్రకారం, భారతదేశంలో ప్రతి ఏటా సుమారు 1000 వరకూ కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతుండగా, మనుగడ రేటు 90% కన్నా తక్కువే వుంది. మహమ్మారి ప్రారంభమైనప్పటి నుంచి, రేలా హాస్పిటల్ లో 120కి పైగా కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలు జరగ్గా, గణనీయస్థాయిలో 99.2% విజయం సాధించాయి. ఎంతో ప్రసిద్ధిచెందిన సర్జన్లు, ఫిజీషియన్లు, కాలేయవిషయానికి ప్రత్యేకించిన ఎనస్థటిస్టులు, ఇంటెన్సివస్టులు, నర్సులు, మద్దతు సిబ్బంది పురోగామి కృష్ణ రోబోటిక్స్ దాతలకు లాప్రోస్కోపిక్ సర్జరీ వంటి అధునాతన సాంకేతికతల సమ్మేళనంతోనే ఈ అసాధారణ విజయం సాధ్యమయింది. ప్రొఫెసర్ మహమ్మద్ రేలా, చైర్మన్ - రేలా హాస్పిటల్, ఈ సందర్భంగా మాట్లాడుతూ 'మేం సరైన దిశగా సాగుతున్న భిన్నమైన వారిమి, ఈ ఫలితాలు మాకు గర్వకారణంగా వున్నాయి. ప్రపంచవ్యాప్తంగా, కాలేయ మార్పిడి శస్త్రచికిత్సల్లో మనుగడ శాతం సగటున 90% వరకూ వుంటుంది, అయితే, ప్రపంచ ప్రమాణాలతో పోల్చినప్పుడు మా మనుగడ శాతం చాలా ఎక్కువగా వుంటోంది. కాలేయ వైఫల్యానికి అత్యున్నస్థాయి చికిత్సని అందిచడానికి కట్టుబడి పనిచేస్తున్న మా ప్రత్యేక నిపుణుల బృందం చేస్తున్న కృషి ఫలితమైన ఈ మెరుగైన మనుగడ రేటు మా రోగులకి ప్రత్యేకమైన వరం'' అన్నారు. గతంలో, కాలేయ మార్పిడి గురించి అందుకు సూచించిన వైద్యులు, రోగులూ ఇద్దరూకూడా నిరాశాపూరితంగా, ఆందోళనగా వుండేవారు. అయితే, ఏళ్ళు గడుస్తున్న కొద్దీ, కాలేయ మార్పిడిలో మనుగడ రేటు పెరుగుతోంది. ఈ శస్త్రచికిత్స తరవాత 90% మనుగడ రేటు అనేది అత్యంత నాణ్యంగా నిర్వహించిన కాలేయ మార్పిడుల్లో అంతర్జాతీయంగా గుర్తించిన ఒక ప్రమాణం, రేలా ఆస్పత్రిలో రోగుల ప్రస్తుత మనుగడ రేటు 99.2 గా వుంది. ఇది గణనీయమైన విజయమని నేను భావిస్తున్నాను, అనికూడా ఆయన అన్నారు. 'మా కాలేయ కార్యక్రమం బలం పుంజుకోవడం కొనసాగుతోంది. ఏటికి ఏటూ అది అద్భుతంగా ప్రగతి సాధిస్తోంది. రోగుల యాక్సెస్, సృజనాత్మకమైన చికిత్సలు, సంక్లిష్టమైన కేసుల్లో ప్రయాక్టివ్ ఇంటర్ డిసిప్లినరీ సంకరక్షణ నమూనాలని మేం విజయవంతంగా అభివృద్ధి చేయగలిగేం, మా యావత్ బృందం అవిశ్రాంతంగా కృషి చేస్తూ రోగులకి అందిస్తున్న అత్యంత శ్రేష్టమైన, నాణ్యమైన చికిత్సలు, సేవలు అందిస్తున్నదానికి ప్రతిఫలంగానే కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న రోగులకి అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయి'అని డా, ఇలంకుమరన్, సిఇఒ, రేలా హాస్పిటల్స్ అన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### మయన్మార్ తిరుగుబాటు

పొరుగుదేశం మయన్మార్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం ఆందోళనకరం. నేటి ఆధునిక ప్రపంచంలో కూడా సైన్యం.. ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు మనుగడలేకుండా అధికారాన్ని చేజిక్కించుకోవటం గర్హనీయం. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న సాకుతో మూడు నెలల క్రితం ఎన్నికైన ప్రజాప్రభుత్వాన్ని కూలదోసి అధికారాన్ని హస్తగతం చేసుకున్నది. సైన్యాధిపతి మిన్ ఆంగ్ లయాంగ్ సర్వాధికారాలు చేజిక్కించుకుని దేశంలో అత్యయిక స్థితి విధించారు. విమానాశ్రయాలను మూసివేశారు. మయన్మార్ రాజధాని నేపిడా సహా దేశంలోని ప్రధాన నగరాల్లో మొబైల్, ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. టెలివిజన్ ప్రసారాలపై ఆంక్షలు విధించారు. అధికార నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ (ఎన్‌ఎల్‌డీ) నేత ఆంగ్‌సాన్ సూకీతో పాటు, అధ్యక్షుడు విన్‌మింట్, ఇతర కీలక నేతలను నిర్బంధించారు. ఏడాదిపాటు ఎమర్జెన్సీ అమలుచేసి, ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించి, అధికారం అప్పగిస్తామని మిలిటరీ ప్రకటించింది.

బ్రిటిష్ వారినుంచి విముక్తిపొందిన 1948 నాటినుంచీ మయన్మార్‌లో ప్రజాస్వామ్యం పాదుకొనకుండా మిలిటరీ కండబలం చూపుతూనే ఉన్నది. 1962లో బర్మా స్వాతంత్ర్యోద్యమనేత జనరల్ ఆంగ్‌సాన్‌పై తిరుగుబాటు చేసి, అతన్ని హతమార్చి అధికారం చేజిక్కించుకున్నది. తండ్రి హత్య జరిగినప్పుడు రెండేండ్ల చిన్నారి అయిన ఆంగ్‌సాన్ సూకీ తల్లి సంరక్షణలో విదేశాల్లో గడిపింది. 1988లో స్వదేశానికి తిరిగి వచ్చి ప్రజాస్వామిక ఉద్యమాలకు ప్రాణం పోసి సైనిక పాలనకు వ్యతిరేకంగా గళం విప్పింది. పౌర, ప్రజాస్వామిక హక్కుల కోసం సూకీ చేసిన శాంతియుత పోరాటానికి ప్రపంచవ్యాప్తంగా మద్దతు లభించింది. మొక్కవోని దీక్షకు గుర్తింపుగా 1991లో నోబెల్ శాంతి బహుమతి లభించింది.

మయన్మార్‌లో గత ఐదు దశాబ్దాలుగా మిలిటరీ అన్నింటా ఆధిపత్యం నెరపుతున్నది. ప్రజాఉద్యమాలు పెల్లుబికినప్పుడల్లా ఎన్నికలను ఓ తంతుగా జరిపి పాలనాపగ్గాలు తమ చేతుల్లో ఉండే విధంగా వ్యవహరిస్తున్నది. మిలిటరీ తీరుకు నిరసనగా సూకీ నేతృత్వంలోని ఎన్‌ఎల్‌డీ 2010నాటి ఎన్నికలను బహిష్కరించింది. అప్పుడు మిలిటరీ చెప్పుచేతల్లోని యూనియన్ సాలిడారిటీ అండ్ డెవలప్‌మెంట్ పార్టీ (యూఎస్‌డీపీ) అధికారం చేపట్టింది. ఆ తర్వాత 2015లో సూకీ పార్టీ ఎన్నికల్లో గెలిచినా అధికారం అప్పగించేందుకు మిలిటరీ సిద్ధపడలేదు. స్టేట్ కౌన్సిలర్‌గా పాలన సాగించటానికే అంగీకరించింది. తాజాగా గత నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన సూకీని అధికారం చేపట్టకుండా అడ్డగించింది. మయన్మార్ మిలిటరీ అరాచకాన్ని అమెరికా సహా యూరోపియన్ దేశాలన్నీ ఖండించాయి. ఐక్యరాజ్యసమితి కూడా తీవ్రంగా గర్హించింది. మయన్మార్‌లో ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా ప్రపంచ దేశాలు ఒత్తిడి తేవాలి. అక్కడి ప్రజాస్వామ్య శక్తులకు సంఘీభావం తెలపాలి.

### ఘనంగా మాజీ కౌన్సెలర్ స్వర్గీయ ప్రగడ పాపయ్య 6వ వర్ధంతి



గాజువాక: 87వార్డ్ కళింగ వీధి లో మాజీ కౌన్సులర్ ప్రగడ పాపయ్య గారి 6వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాపయ్య చిత్ర పటానికి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. 87వార్డ్ కార్పొరేట్ అభ్యర్థి ప్రగడ విజయలక్ష్మి మాట్లాడుతూ గతం లో 30 వ వార్డ్ కౌన్సులర్ గా పని చేసి మంచి పేరు సంపాదించి, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నరని కొనియాడారు. అనంతరం ప్రగడ విజయలక్ష్మి, ప్రగడ కుటుంబ సభ్యులు చేతులు మీదగా 150చీరలు నిరుపేదలకు పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, ప్రగడ శీనువాసు,ప్రగడ కొండమ్మ, ఇల్లపు రాము, దుగ్గపు దానప్పలు, గాలి ఆనంద్, గిరాడ అప్పన్న, పాలిశెట్టి శ్రీను ,ఆడారి శీను, గొనప సన్యాసినాయుడు ,ఎస్ పాపారావు, దాక సత్తిబాబు, ప్రగడ అప్పల నరసింహులు, మళ్ళా బాబూనాయుడు, కరణం లక్ష్మి, ,కాండ్రేగుల కృష్ణ, మార్పు గోవిందా,శ్రీరాములు, సీరపు పాపారావు ,బొండా గోవిందా రాజులు, పాలిశెట్టి శీను, గెద్దాడ ఈశ్వర్ రావు, చిన్న అప్పన్న , ఈర్ల శ్రీరాములు,కె వి నారాయణ ,ప్రగాడ శంకర్రావు,పూడి ఆనంద్, పూడి శ్రీను, బి ప్రసాద్, ప్రగడ గోవింద్రాజుల,బుల్లట్ రమణ, సబ్బవరపు ఈశ్వర్రావు, గణేష్,బి రాము, సుబ్బారావు, రాజుకుమారు,పి దానయ్య, , అప్పుడు , రాము , డి రంజిత్, మొదలగు వారు పాల్గొన్నారు.

## 14వ వార్డులో బూత్ కమిటీ, వార్డు కమిటీ ల సమావేశం




సీతమ్మధార : 14వ వార్డు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కె అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో బూత్ కమిటీ సభ్యులు, వార్డు కమిటి సభ్యులతో సమీక్ష సమావేశం బాలయ్య శాస్త్రి లే అవుట్ లో గల శెట్టి బలిజ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కె అనిల్ కుమార్ రాజు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న నాటి నుండి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచి ప్రజలు మన్ననలు చురగొంటున్నారని కావున రాబోవు జీవీఎంసీ ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేసి జీవీఎంసీ మేయర్ పదవి మన ముఖ్యమంత్రి కి గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొక్కాకుల రామకృష్ణ, TSN. మూర్తి,కోడూరు సత్యనారాయణ, బల్ల శ్రీనివాస్, అప్పన్న,స్టీల్ ప్లాంట్ నాయుడు, కె.సుశీల, భాష, స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు దడ పుట్టిస్తున్న పంచాయతీ ఎన్నికలు

### - మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు




దేవరాపల్లి : పంచాయితీ ఎన్నికల్లో పార్టీ గుర్తులు లేకపోయినా వైసీపీ నాయకులకు ఎందుకు దడ పడుతుందోనని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. స్థానిక మహేశ్వరి నాయుడు ఇంటి వద్ద బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 72 ఎల్ల ప్రజాస్వామ్య చరిత్రలో ఏపీలో ఎక్కడ దౌర్జన్యాలు, రౌడీయిజం తో రాజకీయాలు చేయలేదన్నారు. స్థానిక పోరు లో ప్రజల వ్యతిరేకత కనిపిస్తోంది అన్న భయంతో టిడిపి నాయకుల పై దాడులకు దిగుతున్నారని,ప్రభుత్వం తప్పిదాలను ఎత్తి చూపితే కేసులు పెట్టిన ఈ ప్రభుత్వం ఎంత మందిపై కేసులు పెడుతుందో అంతా అభిమానాన్ని ప్రజల నుంచి తమకు మద్దతు వస్తుందన్నారు. ఏడాదిన్నర పాలనలో వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు విసిగిపోయారని అన్నారు. ఇసుక మద్యం మాఫియా లతో అవినీతి ఆగడాలకు ప్రభుత్వం పాల్పడుతోందన్నారు. మద్యం టెండర్లలో కమీషన్లకు కక్కుర్తిపడి చీప్ లిక్కర్ తెచ్చి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. ప్రజలు ఇప్పటికైనా కళ్లు తెరవాలని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచి వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మాజీ అధ్యక్షుడు బండారు రామారావు, ఎల్లేటి కరుణాకర్ నాయుడు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలే ప్రచార అస్త్రాలు

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త సూర్యచంద్ర



మాకవరపాలెం ప్రభుత్వ వైఫల్యాలే ప్రచార అస్త్రాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. బుధవారం మాకవరపాలెం మండలంజి.గంగవరం పంచాయతీ జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నమ్మి జ్యోతి బుధవారం సూర్యచంద్ర సమక్షంలో లచ్చన్నపాలెం నామినేషన్ కేంద్రం వద్ద నామినేషన్ దాఖలు చేశారు. భారీ ఎత్తున జనసైనికులు బైక్ ర్యాలీగా వెళ్లి నామినేషన్లను సమర్పించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమల్లో వివక్ష చూపుతూ పేదవారికి అందకుండా వైసిపి మద్దతుదారులకు అందుతున్న పరిస్థితి ఉందన్నారు. ఈ పరిస్థితిని జీర్ణించుకోలేని పేదలే మా జనసేన పార్టీకి అండగా నిలంనస్తున్నారన్నారం. సమస్యలపై ప్రశ్నిస్తున్న మా జనసైనికులకి అండగా నిలుస్తున్నారని, మా పోరాటానికి ప్రజల మద్దతు లభిస్తుందన్నారు. మార్పు పంచాయతీ నుంచే ప్రారంభం కానుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నమ్మి మంగరాజు, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, ఎం.పోతురాజు, నమ్మి రమణరాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ అల్లు నరేష్, శ్రీను, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## సమకవి సమయం

### ఇబ్బందే

ఉన్నత చదువులు చదివేము-ఫలితం అంతంతే...?
కొందరు వరకే ఫలితం ఇంతంతే...
కమ్మరి శాల్లో సమ్మెట్టేద్దామంటే... పనిలేదు
మోపులు మోస్తామంటే... చేతారపని కరువే...
'కబలం' రెండు పూటలు కలిమేది?
సవ్యంగ పాలన విధానం విధులేవి?
ఓటులు రాజ్యం వ్యాపారం
ఆకాశం తాకిన ధరలే...
చూద్దాం ఎన్నాళ్ళో - బతికి నన్నాళ్ళు...
మారేదంది- ముందుంది
ఆ... జనాలతో నడుస్తుంది
సుభిక్ష పాలన అంటుంది
మత్తుకు (నిసానీరు) అలవాటు - కొందరంటు
అనారోగ్యాలుతో వారంటు- మందులు మింగుట కర్మంటు
శాస్త్రవేత్తలు విజ్ఞానం - ఎన్నెన్నో విధాలు
ప్రపంచానికే వెలుగులు - వారి మార్గాలు
దేవతలంత ఎప్పుడు భారత పుడిమిన అడుగులు పెడతారు
భారత భూమికి మోక్షం పడుతుందంటాము
అమ్మ, నాన్న మాటలు తగ్గి
మమ్మీ, డాడి మాటలు పెరిగి
మాట, మాట ఫలుకులకు
ఆంగ్ల పదాలే జోరంటు
ఇదేమి తంటా...
మన తెలుగుభాష పోతుంది మన యింట

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

| మాసం : పుష్య; తిథి : సప్తమి మ.2.13; స్వాతి రా.9.49; వ.మ.2.58ల 4.16. | గురువారం 04 -02-2021 |
|---|---|

a **మేషం:** మీ చుట్టు ప్రక్కల వారితో మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వైద్యులకు శస్త్రచికిత్సలలో ఏకాగ్రత మెళకువ చాలా అవసరం. ఉద్యోగస్తులు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. b **వృషభం** : కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. స్త్రీలకు దైవ, పుణ్యకార్యాల పట్ల ఆసక్తి పెరుగు తుంది. సిమెంటు, కలప, ఇటుక వ్యాపారస్తులకు పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** : ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం పడిగాపులు తప్పవు. సోదరి, సోదరులతో ఉల్లాసంగా గడుపు తారు. దైవ దర్శనాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆత్మస్థైర్యంతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. d **కర్కాటకం** : బ్యాంకుల్లో మీ పనులకు స్వల్ప ఆటంకాలు ఎదురవుతాయి. ఇతరులకు వాహనం ఇవ్వటం వల్ల సమస్యలు తలెత్తుతాయి. అకాల భోజనం, విశ్రాంతి లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. స్థిరాస్తి విక్రయానికి ఆటంకాలు తొలగి పోగలవు. చెప్పు డు మాటలకు ప్రాధాన్యమివ్వటం మంచిది కాదని గ్రహించండి. e **సింహం** : సంఘంలో మీ మాటకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయవలసి వస్తుంది. సినిమా, సంగీత, నృత్య కళాకారులకు సన్మానాలు వంటివి జరుగుతాయి. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. స్త్రీలకు టి.వి కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలు అందుతాయి. f **కన్య** : మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. పాత వస్తువులను కొని సమస్యలు తెచ్చుకోకండి. స్త్రీలకు అయిన వారి ఆరోగ్యం కలవరపరుస్తుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో బిజిగా ఉంటారు. బ్యాంకు వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. g **తుల** : ఉత్తర ప్రత్యు త్తరాలు సంతృప్తినిస్తాయి. వ్యాపారాల అభివృద్ధికి బాగా శ్రమిస్తారు. స్త్రీలకు సంపా దన పట్ల ఆసక్తితో పాటు అవకాశాలు కలిసిరాగలవు. రుణం తీర్చి తాకట్టు వస్తువులను విడిపిస్తారు. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెంచు కుంటారు. h **వృశ్చికం** : నిరుద్యోగులు నిరుత్సాహం వీడి ఆత్మ విశ్వా సంతో యత్నాలు కొనసాగించటం మంచిది. పెద్దలను, ప్రముఖులను కలుసుకొని వారికి బహుమతులు అందజేస్తారు. i **ధనుస్సు** : ంవ్యాపారాల్లో పోటీని తట్టు కుంటారు. మీ కార్యక్రమాలలో స్వల్ప మార్పులుంటాయి. కాంట్రాక్టర్లకు ఏకాగ్రత లోపం వల్ల చికాకులు తప్పవు. j **మకరం** : స్త్రీలకు బంధు, మిత్రులతో మంచి గుర్తింపు రాణింపు లబి స్తుంది. కొబ్బరి పండ్లు, పూలు, చిరువ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. మీ అలవాట్లు బలహీనతలు అదుపులో ఉంచుకోవడం మంచిది. రాజకీయాల లోని వారికి సమస్యలు తలెత్తుతాయి .k **కుంభం** : వృత్తి ఉద్యోగాల్లో తలెత్తిన ఆటంకాలు తొలగిపోగలవు. దైవ సేవ, పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయిలకు సదవకాశాలు లభిస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకున్నంత సాఫీగా సాగవు. L **మీనం** : కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులు తప్పవు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. విదేశీ యానం కోసం చేసే యత్నాల్లో స్వల్ప చికాకులు ఎదుర్కొంటారు.

## అయ్యప్ప చింతనతో...



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపుతుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గాల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసుకునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసిపోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణు భక్తులు పెట్టుకునే నామాలు కూడా శైవులు నాకి అవమానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమిటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు.

సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు

## సంకీర్తన

ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది.

అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు.

యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందుకుంటున్నాడు.

# రైతులను ఓటు అడిగే హక్కు ముఖ్యమంత్రి కి లేదు

## విలేకరులు సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజానాథ్ ఆరోపణ



బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. బడ్జెట్ పత్రాలు దహనం చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : బీజేపీ రూపొందించిన నల్ల చట్టాలకు మద్దతు పలికి సుమారు 100 మంది రైతుల చావుకు పరోక్షంగా కారకుడైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రైతులను ఓటు అడిగే హక్కు లేదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్ అన్నారు. నర్సీపట్నం లో ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త మీసాల సుబ్బన్న అధ్యక్షతన, డిసిసి అధ్యక్షులు శ్రీరామ్మూర్తి తదితరులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం లభించింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. దివంగత ఎమ్మెల్యే రాజా సాగి కృష్ణ మూర్తి రాజు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాలంలోనే విపరీతమైన వ్యతిరేక చర్చ జరుగుతున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీదే అన్నారు. ఈ రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనాలు చేకూర్చ లేని ప్రభుత్వం గా పేర్కొన్నారు. గత రెండు నెలలుగా ఢిల్లీలో రైతులు చేస్తున్న దీక్షకు మద్దతు పలకకపోగా.... నరేంద్రమోడీకి సాగిలపడుతూ, నల్ల చట్టాలకు పరోక్షంగా సహకరిస్తూ, రైతు వ్యతిరేకిగా గుర్తింపు పొందిన ముఖ్యమంత్రి అన్నారు. పంచాయతీలలో రైతుల కుటుంబాలలో జరిగే ఈ ఎన్నికలలో ఆయన ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు అని ప్రశ్నించారు. బిజెపి , నరేంద్రమోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉత్తరాంధ్ర కు జరిగిన అన్యాయాన్ని ఎండగట్టారు. బడ్జెట్ కేటాయింపులు విషయం లో 25 మంది ఎంపీలు ఉన్నప్పటికీ కనీసం ఆంధ్ర, విశాఖ కి అన్యాయం జరగడం పై ఘోరమైన విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. వచ్చే నవంబరు నాటికి పూర్తి స్థాయిలో అన్ని జిల్లాల్లోనూ, మండలాల్లోనూ, కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణతో కూడిన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# గ్రామీణ నిరుద్యోగ యువత కోసం ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్

## - ఈ నెల 7న స్క్రీనింగ్ టెస్ట్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బిర్లంగి

చోడవరం : గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతి, యువకుల కోసం, వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా ఆంగ్లభాషపై నైపుణ్యాన్ని పెంపొందించేందుకు చోడవరం ప్రేమ సమాజంలో ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్ నిర్వహించనున్నట్లు చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బిర్లంగి తెలిపారు. పట్టణంలోని ప్రేమ సమాజం ఆవరణలో బుధవారం సాయంత్రం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత పోటీ పరీక్షలకు సబ్జెక్టుపై తగిన అవగాహన ఉన్నా, ఆంగ్లభాషపై పట్టు లేక పలు ప్రైవేటు, ప్రభుత్వరంగ సంస్థలలో ఉద్యోగాల్లో నష్టపోతు న్నారన్నారు. వారిని తీర్చిదిద్ది ఆంగ్లభాషపై నైపుణ్యం సాధించాలన్న సదుద్దేశంతో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ప్రేమ సమాజం, ఆర్క్ స్వచ్ఛంద సంస్థలు, బిటి నాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపడుతున్నామని, ఈ నెల 7న ఉదయం 10 గంటలకు అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మౌఖిక పరీక్షలో ఆంగ్ల భాష ప్రాథమిక అంశం, వ్యాకరణంపై ప్రశ్నలు ఉంటాయని, ఈ పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన 30 మంది యువతీ , యువకులను ఎంపిక చేసి వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 10 నుండి మార్చి 11 తో శిక్షణ కాలం ముగుస్తుంది అన్నారు. నైపుణ్యం కలిగిన అధ్యాపకుల బృందంతో శిక్షణా కార్యక్రమం ఉంటుందని, నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9010910345, 9182102956 మొబైల్ నెంబర్ లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్జెడి పి. తిరుపతిరావు, ఆర్ ప్రసాద్, ప్రేమ సమాజం రాజు, రిటైర్డ్ పోస్ట్మాస్టర్ కృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఏపీఈపిడిసిఎల్ మహా ధర్నా



పాడేరు : ప్రజా వ్యతిరేక చట్టాలను ముసాయిదా బిల్లును విద్యుత్ సహజ ఇంధన వనరులను స్వదేశీ విదేశీ ప్రైవేటు పెట్టుబడిదారులకు ధారాదత్తం చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక పాడేరు విద్యుత్ శాఖ ఉద్యోగులు భోజన విరామ సమయంలో విద్యుత్ డివిజన్ కార్యాలయంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు మాట్లాడుతూ విద్యుత్ సవరణ బిల్లు లను రద్దు చేయాలని కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే విద్యుత్ శాఖ ప్రైవేటీకరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ భవిష్యత్తు అగమ్యగోచరంగా మార్చకుండా వ్యక్తిగత ఉద్యోగ కార్మిక భద్రతను కల్పించాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం సరికాదని ప్రజావ్యతిరేక కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకొని వాటిని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ముసాయిదా బిల్లు వలన విద్యుత్ ఉద్యోగులు కాకుండా కాంజుమార్స్ కూడా నష్టపోతుం దని, అందుకే వెంటనే ఈ బిల్లుని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు ఏడిఈడి భాస్కర్, ఏ ఈ వి ప్రభాకర్ రావు లైన్ ఇన్స్పెక్టర్లు ఎం రతన్ రాజు ఏజెన్సీ 11 మండలాల్లో లైన్ మెన్లు డైలీ వర్కర్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పూడిమడక గ్రామంలో పోలీసు కవాతు

## - సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా - ఏఎస్పి తుహిన్ సిన్హా



అచ్యుతాపురం : గ్రామ పంచాయతీ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఏఎస్ పి తుహిన్ సిన్హా అన్నారు. బుధవారం మత్స్యకార గ్రామమైన పూడిమడక, దుప్పితూరు, బోగాపురం గ్రామాలలో పోలీసు కవాతు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైన దౌర్జన్యాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి సీఐ నారాయణరావు, ఎస్ఐ జి లక్ష్మణరావు, మెరైన్ పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కారు బోల్తా.. ఇరువురికి గాయాలు



మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలోని రామన్నపాలెం సమీపంలో విశాఖపట్నం, నర్సీపట్నం ప్రధాన రహదారిలో బుధవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో నర్సీపట్నం నుంచి విశాఖపట్నం వెళుతుండగా రామన్నపాలెం సమీపంలో కార్ టైరులో గాలి తగ్గిపోయి అదుపు తప్పి పక్కనున్న కొండగెడ్డలోకి దూసుకుపోయింది. ప్రమాద సమయంలో కారులో బెలూన్స్ ఓపెన్ కావడంతో ప్రాణ నష్టం జరగలేదు. కారులో ప్రయాణిస్తున్న ఇరువురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరిని 108 వాహనంలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### కొనసాగిన నామినేషన్ల ప్రక్రియ

గొలుగొండ మండలంలో పలు పంచాయతీలలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. బుధవారం 30 మంది సర్పంచి పదవికి నామినేషన్ వేయగా, మెంబర్ల పదవికి 192 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లుగా ఎంపిడిఒ డేవిడ్‌రాజు తెలిపారు.

# కరోనా టీకాపై అపోహ వద్దు

## గొలుగొండ తహశీల్దార్ వెంకటేశ్వరరావు



గొలుగొండ : కరోనా టీకాపై అపోహలు అవసరం లేదని గొలుగొండ తహశీల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన స్థానిక పిహెచ్‌సిలో వీఆర్వోలు, ఆర్ఐలతో పాటు కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ లక్షల రూపాయిలు వెచ్చించినా దొరకని వ్యాక్సిన్ నేడు ఉద్యోగులకు ఉచితంగా అందుతుందని, దీనిని ఉద్యోగస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే వాసు పల్లి గణేష్ కుమార్ జన్మదినోత్సవ సంబరాలు




విశాఖపట్నం : దక్షిణ శాసనసభ్యుడు వాసు పల్లి గణేష్ కుమార్ జన్మదినోత్సవాన్ని మంగళ వారం జీవీఎంసీ 27వ వార్డ్ దొండపర్తి రామాలయం వద్ద వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాసుపల్లి ని ఆహ్వానించి పూలవర్షం కురిపిస్తూ మేళతాళాలు, హారతులతో వేదిక వద్దకు తోడ్కొని వెళ్లారు.అభిమానులు, కార్యకర్తల ఆనందోత్సహాల మధ్య వాసుపల్లితో కేకు కట్ చేయించి గజమాల తో సత్కరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ప్రజల అభిమానాన్ని గుర్తుపెట్టుకుంటానని తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.నీలపు సర్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రజాభిమానం మెండుగా ఉన్న నాయకుడు తమ శాసనసభ్యునిగా చెప్పుకోవడం తనకెంతో గర్వకారణమన్నారు. వాసుపల్లి వంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని,నియోజక అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతారని కొనియాడారు. అనంతరం వాసుపల్లి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో అనేకమంది వైసీపీ నాయకులూ, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని వాసుపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అక్కిరెడ్డిపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక : జీవీఎంసీ 68వ వార్డులో కాళికా నగర్, మింది, అక్కిరెడ్డిపాలెంలలో సుమారు 60 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇ ఇ ప్రసాద్, జీవీఎంసీ అధికారులు, గుడివాడ లతీష్, అనూష, వార్డ్ అధ్యక్షులు వెంకటరమణ, ఈటి శ్యామలరావు, నూకరాజు, జోషప్, గొంతెన వెంకటలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన 40 కుటుంబాలు



దేవరాపల్లి : మండలంలోని బోయిలకింతాడ, కొత్తూరు గ్రామాలకు చెందిన 40 కుటుంబాలు వైసీపీ నుంచి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. బోయిలకింతాడ పంచాయతీ టిడిపి మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి కొమర గణేష్ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు సమక్షంలో బి.కింతాడ శివారు బి. కొత్తూరు గ్రామం నుంచి బొబ్బిలి, కోనవారి, పిల్లావారి, మేకలవారి, వియ్యపువారి, పెంటకోటవారి కుటుంబాలు ఉండగా, అలాగే బోయిలకింతాడ గ్రామనికి చందిన గోరపల్లి, తుంపాల, ఆన్నం వారి,కోమర వారి,కడియంవారి కుటుంబాలు ఉన్నాయి.వీరందరికీ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో వైకాపా నాయకులు అరాచకాల తాళలేకే రామానాయుడు నాయకత్వంలో పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మాజీ అధ్యక్షులు బండారు రామారావు, కోమర బాబురావు, కొప్పాక కాసుబాబు, బొబ్బిలి సత్యనారాయణ, సింహాద్రి, పిల్లా నాయుడు,కోన ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

గొలుగొండ : నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం చురుగ్గా జరుగుతున్నట్లు ఫెడరేషన్ విశాఖ జిల్లా రూరల్ కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు, ఏపీబిజేఏ జిల్లా రూరల్ అధ్యక్షులు పి.నాయుడుబాబు తెలిపారు. ఫెడరేషన్ నాయకులు గొలుగొండ మండలంలో పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీబిజేఏ కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సీ పట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి పెదిరెడ్ల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం, సారాతో పట్టుబడ్డ ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు

మాకవరపాలెం : మండలంలో మద్యం, సారాతో పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు మాకవరపాలెం ఎస్సై కరక రాము తెలిపారు. తామరం గ్రామంలో...20 మద్యం సీసాలతో ఒకరు, జంగాలపల్లిలో 40 లీటర్ల సారాతో ఇద్దరు పట్టుబడినట్టు ఆయన చెప్పారు.

# చింతలపూడిలో అంబేద్కర్ విగ్రహం మెడలో

## చెప్పుల దండ వేయడం దుర్మార్గమైన చర్య

### దళిత బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు చింతాడ సూర్యం



విశాఖపట్నం : చింతలపూడిలో అంబేద్కర్ విగ్రహం మెడలో చెప్పుల దండ వేయడం దుర్మార్గమైన చర్య అని దళిత బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు చింతాడ సూర్యం మండి పడ్డారు. అయన మీడియా తో మాట్లా డుతూ అంబెడ్కర్ వంటి మహనీయుని అవమానించడమంటే భారత జాతి మొత్తాన్ని అవమానించినట్లే అని అన్నారు.దేశానికీ దశ దిశా చూపిన మహానుభావునికి మనం ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆవేదనగా ప్రశ్నించారు. ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తే ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కావని అభిప్రాయపడ్డారు. నిందితునికి కఠిన శిక్షలు వేయకపోతే ప్రభుత్వం పెద్ద తప్పుచేసినట్లే అని సూర్యం అభిప్రాయపడ్డారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు స్థానికులు కూడా పెద్ద ఎత్తున స్పందించాలని, తద్వారా నిందితులు ఇటువంటి సంఘటనలు చేయడానికి వెనుకంజ వేస్తారన్నారు.

ప్రతీ అంబేద్కర్ విగ్రహం వద్ద సీసీ . కెమెరాలు ఎర్పాటు చేయాలని సూర్యం డిమాండ్ చేశారు.

# టీడీపీ నుండి వైసీపీలోకి వలసలు

## వైసీపీ తీర్థము పుచ్చుకున్న యలమర్తి బుజ్జి



పరవాడ : పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ కి చెందిన మండలవాణిజ్యవిభాగం అధ్యక్షులు యలమర్తి బుజ్జి (అచ్యుతరావు)మరియు వారి అనుచర బృందం 150 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ,ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పథకాల కు ఆకర్షితులై , ప్రతిపక్ష టి.డి.పి పార్టీ నుండి అధికార వై.సి.పి పార్టీ లో చేరడం జరిగింది. వీరిని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్ మాట్లాడుతూ అభివృద్ధి ఆకాంక్షించి ఎవారైనా పార్టీ లోకి వస్తామన్న వారికి సాదరంగా మేము, మా కార్యకర్తలు ఆహ్వానం పలుకుతామని, అది పెద్ద నాయకులా, చిన్న కార్యకర్తలా అనేది కాదని సామరస్యంగా ఎన్నికలు జరిగి నవనిర్మాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్ కి మంచి పునాదులు ఏర్పాడలానేదే అనేదే ముఖ్యమంత్రి జగనన్న తాపత్రయం అని అందుకు వైసీపీ లో ఉన్న నాయకులు నుంచి కార్యకర్తలు వరకు కట్టుబడి పనిచేస్తామని, రాజకీయాలు ప్రజలకు మేలు



చేయడానికే తప్ప తమ స్వార్థం కోసం ప్రతిపక్ష పార్టీలు ప్రజలు మధ్య వైశమ్యాలు సృష్టించాలని చూడడం ఎంతవరకు సమంజసమో ఆ పార్టీ నాయకులు ఆలోచన చేయాలని అన్నారు, ఏదిఏమైనా గ్రామాల్లో ప్రజలు పూర్తిగా అభివృద్ధి వైపు అండగా ఉన్నారు అని ఈ పంచాయతీ ఎన్నికలు ధర్మానికి మరో విజయం అందించ బోతున్నాయి అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ అభ్యర్థి పి. ఎస్ రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు సిరిపురపు అప్పలనాయుడు , మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకారవు,చింతకాయల ముత్యాలు, గొర్లి గోపి, బొద్దపు చిన్నారవు, వై.సి.పి నాయకులు బండారు రామారావు, పల్లా అప్పారావు, ఒమ్మి అర్జున్ రావు, నందవరపు శ్రీను, మారేడిపూడి వినోద్ కుమార్, కోరుకొండ వెంకటరమణ, మడక సూరిబాబు, మడక గణేష్, గంతకోరు రవి, బర్ల వెంకు నాయుడు, బర్ల నూకరాజు, దాలిబోయిన పైడి రాజు , పల్లా వెంకట శ్రీనివాసు, పల్లా తాతారావు, పల్లా చిన అప్పారావు, పల్లా చిన్నారవు, ఉరికుటి సింహాచలం, ఇసరపు రాము, సత్యడ అప్పలరాజు, యలమంచిలి లక్ష్మీ,కోగల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే ప్రతిపక్ష నాయకులపై దాడులు

## - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతోనే ప్రతిపక్ష నాయకులపై దాడులకు, పాల్పడటం, కేసులు పెట్టడం చేస్తున్నారని టిడిపిరాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు విమర్శించారు.బుధవారం టిడిపి కార్యాలయం లో జరిగిన సమావేశంలో భీమిలి జోన్ 1,2,3,4 వార్డులు మరియు భీమిలి రూరల్ నాయకులతో కలసి విలేకరుల సమావేశం లో ఆ య న మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల్లో వచ్చే వ్యతిరేకతను చూసే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని ఎన్నికల అధికారులతో విభేదించి కోర్టులకు వెళ్లారని అన్నారు. కానీ రాజ్యాంగ బద్దంగా రాజ్యాంగాన్ని గౌరవించి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు గాని, దేశ అత్యున్నతమైన సుప్రీంకోర్టు గాని తీర్పు ఇవ్వడం ఐదు కోట్ల ఆంధ్రుల విజయమని గంటా నూకరాజు అన్నారు. కోర్టు తీర్పులను గౌరవించి ఎన్నికల అధికారులు పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వడంతో ఓటమి భయంతో కంగారుపడ్డ వై.సి.పి. నాయకులు ప్రతిపక్ష నాయకులపై దాడులకు పాల్పడటం, కేసులుపెట్టి భయపెట్టడం జరుగుతుందని అన్నారు. ఎటువంటి తప్పు చేయకుండానే రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కింజరాపు అచ్చెన్నాయుడుపై కేసులుపెట్టి అరెస్ట్ చేశారని, రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టాభిపై దాడిచేసి కారుని ద్వంశం చేశారని అన్నారు. ఇలాంటి దాడులకు టిడిపి భయపడదని, దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని అప్పుడే ప్రజల్లో ఎవరి సత్తా ఏంటో తెలుస్తుందని గంటా నూకరాజు అన్నారు. టి డి పి సీనియర్ నాయకులు చిలకా నర్సింగరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరి దమ్ము ఏంటో తెలుతుందని అన్నారు. 1వ వార్డు కార్పోరేటర్ అభ్యర్థి పిట్టా సురేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కి ఊహించని భయం పట్టుకుందని అందుకే ప్రతిపక్ష నాయకులే కాదు వ్యవస్థలపైన కూడా దాడులు చేస్తున్నారని అన్నారు.

రేషన్ సరుకులు డోర్ డెలివరీ అని చెప్పి నిధులను వృధా చేస్తున్నారని అన్నారు. గతంలో లబ్ధిదారులు తీరిక సమయంలో రేషన్ షాపులకు వెళ్లి సరుకులు తెచ్చుకునేవారని, కానీ నేడు డోర్ డెలివరీ అని చెప్పి వాళ్ళు ఎప్పుడు సరుకులు తెస్తే అప్పటివరకు పనులుమానుకొని ఎదురు చూడవలసిన అవసరం వచ్చిందని విమర్శించారు.తగరపువలస డివిజన్ అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ..

పంచాయతీ, జి.వి.ఎమ్.సి.ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా విజయం మనదేనని, జగన్మోహన్ రెడ్డి భయంతోనే దాడులకు పాల్పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాల్గవవార్డు కార్పోరేటర్ అభ్యర్థి గరికిన. ఎల్లయ్య (కింగ్ ) పాసి నర్సింగరావు, రవ్వ వెంకటరావు, కాసరపు నాగరాజు, ఎం.సంజీవకుమార్, కాసరపు ఎల్లాజీ, రెండవవార్డు అధ్యక్షులు బడిగంటం నీలకంఠం, గండిబోయిన పోలిరాజు , కారి అప్పా రావు, పిల్లా రాజేష్, గజ్జి రాజు, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, దాసరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ మరియూ, పోలింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ

## నర్సీపట్నం డెప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆధారిటీ ఆఫీసర్ , సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య...

నర్సీపట్నం: గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా నర్సీపట్నం డివిజన్ పరిధిలో పోలింగ్, నామినేషన్ సెంటర్లను బుధవారం నర్సీపట్నం డెప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆధారిటీ ఆఫీసర్,సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య ఆకస్మిక తనిఖీ చేశారు.

రెండవ విడత (2వ తేదీ నుండి 4వతేదీ) పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో ఎస్ రాయవరం మండలం పెద్ద గుమ్ములూరు, నక్కపల్లి మండలం వెంపాడు, పాయకరావుపేట మండలం నామవరం, నాతవరం మండలం గన్నవరం, మన్యపు రాట్ల గ్రామ పంచాయితీ ల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి , అక్కడ నామినేషన్ల ప్రక్రియ ను పరిశీలించారు.

ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని అనుసరిస్తూ సిబ్బంది ఒకరినొకరు సమన్వయంతో పనిచేయాలన్నారు .

అనంతరం సబ్ కలెక్టర్ ఆయా మండలాల లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా సబ్ కలెక్టరు మాట్లాడుతూ నామినేషన్ లు దాఖలు చేసే అభ్యర్థులు 4వతేదీ ఆఖరి రోజనీ కానీ అభ్యర్థులు వారి నామినేషన్లను దాఖలు చేయడానికి చివరి రోజు ఆఖరి నిముషం 5గంల వరకూ ఆలస్యం చేయకుండా వీలైనంత వేగంగా నామినేషన్లను దాఖలు చేయాలని సూచించారు.

అదే విధంగా అభ్యర్దులు ఎటువంటి ఒత్తిడులకు, భయాందోళనకు గురికావద్దని ధైర్యంగా నామినేషన్లను దాఖలు చేయాలన్నారు . ఎక్కడ ఎటువంటి సమస్య ఎదురైనా, ఎన్నికల ప్రవర్తనా నియమావళి కి సంబంధించి ఎటువంటి సందేహం వచ్చినా, ఫిర్యాదు చేయాలన్నా సబ్ కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన

# పోలింగ్, నామినేషన్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన

## జిల్లా ఎన్నికల పరిశీలకులు ప్రవీణ్ కుమార్



నర్సీపట్నం : గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు ప్రవీణ్ కుమార్ నర్సీపట్నం డివిజన్ నక్కపల్లి , ఎస్ రాయవరం మండలాలలో పర్యటించి పోలింగు మరియు నామినేషన్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలింగ్ సిబ్బంది తో ఎన్నికల ఏర్పాట్లపై తగు సూచనలను జారీచేశారు. ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. జిల్లా ఎన్నికల పరిశీలకుల పర్యటనలో నర్సీపట్నం సబ్ కలెక్టర్ ఎన్. మౌర్య, మండల తాసిల్దార్ లు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# అవంతి కాలేజ్ లో ఇండక్షన్ మీట్ -2021



భీమునిపట్నం : అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలలో ఇండక్షన్ మీట్ - 2021 కార్యక్రమం బుధవారం అవంతి కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రర్ ప్రొపెసర్ వి.కృష్ణ మోహన్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల బాధ్యత తో ఉండాలని, భారంతో ఉండకూడదనీ అన్నారు. అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో చదివిన విద్యార్థులు కు మంచి నాణ్యమైన విద్య ను అవంతి సంస్థలు లెక్చరర్లు అందించగలరనీ తెలిపారు. విద్యార్థులు,వారి తల్లిదండ్రులు అవంతి లో విద్య ఎలాఉంటుందో భయపడవద్దనీ,ఇక్కడ చదివిన విద్యార్థులు మంచి ఉద్యోగాలు పొందారనీ చెప్పారు. గౌరవ అతిథి ఫ్లూయింట్ గ్రిడ్ లిమిటెడ్ డైరెక్టర్ మరియు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్) వెంకటేష్ కుప్పిలి మాట్లాడుతూ విద్యా ర్థులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలనీ విద్యార్థులు వారి తల్లి తండ్రులు ఎంతో కష్టపడి మనల్ని చదివిస్తున్నారో అనేభావన ప్రతీ ఒక్కరికీ ఉండాలనీ కోరారు. చదువు తో పాటు అన్ని రంగాలలో కూడా ముందుండాలనీ చెప్పారు. జనరల్ సెక్రటరీ ఎం. ప్రియాంక మాట్లాడుతూ ప్రతీ విద్యార్థులు ఈ నాలుగు సంవత్సరాలు కష్టపడి చదివితే ఉన్నత పదవులు పొందగలరనీ అన్నారు. అవంతి విద్యాసంస్థలు లో చదివిన వారు ఉన్నత ఉద్యోగాలు పొంది ఉన్నారనీ తెలిపారు. ఏదైనా అర్థం కాకపోతే గూగుల్ లో చెక్ చేసుకుంటే సులభంగా అర్థం అవుతుందనీ అన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి పట్ల అవంతి గ్రూప్ సంస్థల లెక్చరర్లు ఎంతో శ్రద్ధ వహిస్తున్నారనీ చెప్పారు. అంతే కాకుండా విద్యార్థులు కోసం ప్లేస్ మెంట్ లు కూడా నిర్వహించ నున్నట్లు తెలిపారు. అవంతి గ్రూప్ కళాశాల డైరెక్టర్ చందు సుబ్బా రావు, హెచ్. ఆర్, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు వైకాపాకు లేదు

## మాజీ ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. . అధికారంలోకి వచ్చి18నెలలు గడుస్తున్నా ఒక్క కిలో మీటర్ సిమెంట్ రోడ్డు వేయని వైకాపా ప్రభుత్వానికి పంచాయతీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కులేదని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ పీలా గోవింద సత్యనారాయణ గారు అన్నారు. వైకాపా ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయం చరిత్రాత్మక అవ సరం అని అన్నారు.ఈ రోజు తుమ్మపాల పంచా యతీ ఎన్నికల్లో టీడీపీ పార్టీ బలపరిచిన అభ్యర్థు లుతో సర్పంచ్ కొత్తపల్లి జయరాజు అధ్యక్షతన ఆయన స్థానిక పార్టీ కార్యా లయంలో సమావేశంలో పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికలలో ఓటమి భయం తోనే వైకాపా ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏకగ్రీవాలు చేయాలని బెదిరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పోలీసులు వైకాపా కార్యకర్తలాగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి మరియ అందించిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, మళ్ళ సురేంద్ర, నడిపల్లి గణేష్,బొలిశెట్టి శ్రీనివాసరావు, బొద్దపు ప్రసాద్, సబ్బవరపు గణేష్, సందిన సునీల్ కుమార్,వార్డు సభ్యుల అభ్యర్థులు నడిపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

# 185 మంది ఎన్నికల పిఓ, ఏపీఓ లకు శిక్షణ



దేవరాపల్లి : ఈనెల 9న జరగనున్న పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి తెలిపారు. మండల కేంద్రం దేవరాపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కైరిళీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద బుధవారం ఎన్నికల నిర్వహణపై పివో, ఏపీవో లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి ప్రకారం స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు విధుల నిర్వహణలో ఈ ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. తహశీల్దార్ జె. రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రస్తుతం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 7-03-2020వరకు ఉన్న ఓటర్ల జాబితా సిద్ధంగా ఉందని తదుపరి ఆదేశాల మేరకు 2021 జాబితా పెద్దలు చేస్తామన్నారు ప్రస్తుతం జరగనున్న ఎన్నికల బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థి పేర్లు ఉండవని పోలింగ్ బయట పెట్టిన గోడపత్రిక లో మాత్రమే పేర్లు ఉంటాయి అన్నారు.వాటన్నింటినీ సరి చూసుకోవాలని పి ఓ, ఏపీవో లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సిహెచ్. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఏపీఎండిసిలో పనిచేస్తున్న

# గిరిజన ఉద్యోగులను తొలగించడం అన్యాయం



అరకులోయ : ఈనెల 1న తాడిగడప (విజయవాడ) లోని తన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ నిర్వహించిన 406 వ బోర్డు మీటింగ్ లో ఆ సంస్థలో పని చేస్తున్న "177 మంది ఆదివాసి యువతను ఉద్యోగుల నుంచి తొలగించాల"ని తీర్మానించింది. విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ మైనింగ్ ను వెలికితీసి బహుళజాతి కంపెనీలకు అప్పజెప్పడానికి పాలకులు చేసిన కుట్రలను తిప్పికొట్టి బాక్సైట్ గనుల తవ్వకాల ఒప్పందాలను, జీవోలను రద్దు చేయించగలిగినందుకు కక్షసాధింపు చర్యగా ఆదివాసి ఉద్యోగులను తొలగించనున్నారు. ఆదివాసి యువతను ఉద్యోగుల నుంచి తొలగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవంబర్ 11, 2020 అనుమతి కూడా మంజూరు చేసిన అనంతరం మంగళవారం జరిగిన బోర్డు మీటింగ్ లో ఏపీఎండీసీ ఆదివాసి ఉద్యోగులను తొలగించడానికి తీర్మానం చేసింది.

2004లో బాక్సైట్ మైనింగ్ ప్రభావిత ప్రాంతలైన అరుకువెలి, అనంతగిరి,జర్రెల (జికె వీధి) ప్రాంతాల నుండి 214 మంది ఆదివాసి నిరుద్యోగ యువతకు ఏపీ ఎమ్ డి సి సిక్స్ అనిపించింది. ఈ శిక్షణ ద్వారా ఆదివాసి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడానికి లేదా ఈ ప్రాంత అభివృద్ధి కొరకు బాక్సైట్ తవ్వకాలు చేపడుతున్నామని పాలకులు ఎంత నమ్మించే ప్రయత్నం చేసిన ఆదివాసులు అంగీకరించకపోవడం, ఆదివాసీ లకు రక్షణగా ఉన్న రాజ్యాంగ సంస్థలు చట్టాలు అడ్డు రావడం పాలకుల ప్రయత్నాలకు బ్రేకులు వేసింది. తీవ్ర ఒత్తిడికి లోనైనా ఏపీఎండిసి రాష్ట్ర ప్రభుత్వం ఆ సంస్థ తో పాటు ఇతర శాఖల్లో శిక్షణ పొందిన యువతను ఉద్యోగులుగా నియమించింది. అయితే గత 16 సంవత్సరాల నుండి ఆదివాసి యువత యొక్క సేవలను వివిధ రూపాల్లో ఉపయోగించుకున్న ప్రభుత్వం నేడు' బాక్సైట్ అనుమతులు ఒప్పందాలు జీవోలు రద్దు కాబడి నందున ఆదివాసి యువతను ఉద్యో గుల నుంచి తొలగిస్తామని" అనడం హాస్యాస్పదంగా ఉంది. అంటే ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ మూసి వేస్తున్నారా అని ప్రశ్నిస్తున్నాను.

ఈ ఉద్యోగులను తొలగిస్తే 177 ఆదివాసి కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి రోడ్డున పడే అవకాశం ఉంది. ఆదివాసుల పట్ల ఇంత నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న అధికార పక్షానికి ఈ పంచాయతీ ఎన్నికల్లో ఆదివాసులు ఎవరు ఓట్లు వేయకుండా తగిన బుద్ధి చెప్పాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ ఏక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ రామరావుదొర డిమాండ్ చేస్తున్నారు.

డివిజన్ లో 10 సర్పంచ్, 47 వార్డు మెంబర్ల

## తిరస్కరణకు గురైన నామినేషన్ దరఖాస్తులు అప్పీలు

### ఆర్డీవో ఎస్.మల్లిబాబు

పెద్దాపురం : డివిజన్ లో 10 సర్పంచ్, 47 వార్డు మెంబర్ల తిరస్కరణకు గురైన నామినేషన్ దరఖాస్తులు అప్పీలు చేసుకున్నట్లు ఆర్డీవో ఎస్. మల్లిబాబు తెలిపారు. ఆర్డీవో, ఏపీజిడిసి సుధారాణిల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా డివిజన్ లో 10 మంది సర్పంచ్ అభ్యర్థులు, 47 వార్డు మెంబర్ల తిరస్కరించబడిన నామినేషన్ లు అప్పీలు చేసుకున్నట్లు ఆర్డీవో తెలిపారు. పెద్దాపురం, రంగంపేట, జగ్గంపేట, గండేపల్లి, ఏలేశ్వరం, కిర్లంపూడి మండలాలకు ఆర్డీవో ఎస్. మల్లిబాబు, నామినేషన్ల అప్పీలు స్వీకరణ అధికారులుగా వ్యవహరించారు.

List of Withdrawal of candidature on 2.2.2021

| S.No | Name of the Mandal | No of the Gram Panchayat | No.of candidates withdrawn to contesting t | |
|---|---|---|---|---|
| | | | No of Sarpanch | No of Ward Meml |
| 1 | Gandepalli | 18 | 5 | 29 |
| 2 | Jaggampeta | 16 | 2 | 28 |
| 3 | Kirlampudi | 19 | 0 | 5 |
| 4 | Kotananduru | 17 | 2 | 15 |
| 5 | Peddapuram | 23 | 1 | 7 |
| 6 | Prathipapu | 23 | 0 | 13 |
| 7 | Rangampeta | 17 | 3 | 9 |
| 8 | Rowthulapudi | 26 | 2 | 6 |
| 9 | Shankavaram | 14 | 1 | 3 |
| 10 | Thondangi | 22 | 7 | 41 |
| 11 | Tuni | 19 | 9 | 77 |
| 12 | Yeleswaram | 12 | 9 | 46 |
| | Total | 226 | 41 | 279 |

### మద్యరహితంగా

# పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు సహకరించాలి

- విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్.

*- మద్యం, నాటుసారా అక్రమ రవాణా నియంత్రణకు ఎస్.ఈ.బి. కంట్రోల్*

*- సమాచార సేకరణకు నిరంతరం పని చేసే విధంగా చర్యలు*

***- 08922 274865 లేదా 9440902363 సమాచారాన్ని అందించాలని ప్రజలను కోరిన జిల్లా ఎస్పీ***



విజయనగరం : విజయనగరం జిల్లాలో 2,3,4 విడతల్లో జరిగే పంచాయతీ ఎన్నికలను మద్యరహితంగా నిర్వహించేందుకు స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లుగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి బుధవారం తెలిపారు. మద్యం, నాటు సారా అక్రమ తయారీ, రవాణాను నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఎస్ఈబి కంట్రోల్‌ను ఏర్పాటు చేసామన్నారు. ఈ కంట్రోల్‌లో సమాచార సేకరణకు ఏర్పాటు చేసిన 08922-274865కు లేదా 9440902363కు మద్యం, నాటుసారా అక్రమ తయారీ, రవాణా సమాచారాన్ని అందించాలని ప్రజలను జిల్లా ఎస్పీ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అక్రమార్కులపై దాడులు నిర్వహించి, ఎన్నికలను మద్య రహితంగా నిర్వహిస్తామన్నారు. ఇందుకుగాను 6 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను, మరో 12 అంతరాష్ట్ర, అంతర జిల్లా చెక్ పోస్టులను కూడా ఏర్పాటు చేసామన్నారు, వాహన తనిఖీలను నిరంతర పర్యవేక్షణకు సిసి కెమెరాలను ఏర్పాటు చేసామన్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఎక్కువగా అవకాశం ఉన్నందున ఓటర్లుకు బహుమతులుగా ఇచ్చేందుకు ఎటువంటి వస్తువులను తరలించకుండా నిరంతరం వాహన తనిఖీలను చేపడుతున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి జిల్లాలో అక్రమ మద్యం, నాటుసారా తరలించే వారిపై 56 కేసులను నమోదు చేసి 42మందిని అరెస్టు చేసామన్నారు. అంతేకాకుండా, స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో సిబ్బంది విస్తృతంగాదాడులు నిర్వహించి 1222లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం, 25, 830 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో జిల్లా ఎస్ఈబి పోలీసులే అత్యధికంగా నాటుసారా, మద్యం 70,000 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశాము. పార్వతీపురం ఏరియాలో 529 బైండోవరు చేయడమైనది. పోలీసు కార్యాలయంలో ఆఫీసు సూపరింటెండెంట్‌గా పని చేసి, ఇటీవలే బదిలీపై రేంజ్ పోలీసు కార్యాలయంకు వెళ్ళిన చీపురుపల్లి గోపీనాథ్ సేవలు శ్లాఘనీయమని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లా పోలీసు కార్యాలయంబి – సెక్షను పర్యవేక్షకునిగా గోపీనాథ్ పోలీసుశాఖలో సమర్ధవంతంగా పని చేసి, జిల్లా పోలీసుశాఖకు విశిష్టమైన సేవలందించారన్నారు. ట్రెజరీకి బిల్లులను సకాలంలో పూర్తి చేసి పంపడం, వాటిని మంజూరయ్యే విధంగా నిరంతరం పర్యవేక్షించేవారన్నారు. గోపీనాథ్ సమర్ధతతను, సేవలను గుర్తించి విశాఖపట్నం రేంజ్ కార్యాలయంలో ఇన్స్‌పెక్షన్స్ స్టోర్ సూపరింటెండెంట్‌గా ఉన్నతాధికారులు బదిలీ చేయడమైన దన్నారు. రేంజ్ కార్యాలయంలో కూడా సమర్ధవంతంగా పని చేసి, మరింత గుర్తింపు పొందాలని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి ఆకాంక్షించారు. అనంతరం, గోపీనాథ్‌ను జ్ఞాపిక, మెమెంటోతో సత్కరించి, ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఈనెల 17న జరగబోయే మూడవ దశలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వర్తించి

## ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలి : సలిజాముల వెంకటేశ్వర్




పాడేరు : ఈనెల 17-2-2021 జరగబోయే మూడవ దశలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వర్తించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలని ఏజెన్సీలో రిటర్నింగ్ అధికారులకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు అదనపు జిల్లా ఎన్నికల అధికారి మరియు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డా.సలిజాముల వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం స్థానిక కాఫీహౌస్ సమావేశ మందిరంలో పాడేరు నియోజకవర్గం అరకు నియోజకవర్గానికి సంబంధించి 'ఎన్నికల నిర్వహణ సిబ్బంది శిక్షణ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆర్‌వో లు, ఏ ఆర్ వో లు కీలకంగా వ్యవహరించాలని చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆయన తెలిపారు. నామినేషన్ స్వీకరణ స్క్రూట్ని, అభ్యర్థులకు గుర్తులు కేటాయింపులో ఏ విధమైన నిర్లక్ష్యం లేకుండా పని చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉప జిల్లా ఎన్నికల అధికారిణి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారిణి కె లక్ష్మి శివజ్యోతి మాట్లాడుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టేజ్ 1లో ఎన్నికల అధికారులకు ఎన్నికల విధులు ఏవిధంగా చేపట్టాలో వివరించారు. చిన్నచిన్న కారణాలతో నామినేషన్ల ను తిరస్కరించరాదని నిష్పక్ష పాతంగా ఎన్నికల్లో పనిచేయాలని ఆమె తెలిపారు. నామినేషన్ వేసిన రోజు నుండి రోజువారి నివేదికలు ఎటువంటి తప్పులు లేకుండా మా కార్యాలయానికి పంపిం చాలని ఆమె తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీన నామినేషన్ స్వీకరణ ప్రారంభం అవుతుందని ఫిబ్రవరి 8వ తేదీన నామినేషన్ల తుది గడువు అని ఫిబ్రవరి 9న నామినేషన్ పరిశీలన చేయాలని ఫిబ్రవరి 10న నామినేషన్ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించాలని ఫిబ్రవరి11న అభ్యంతరాలపై తుది నిర్ణయమని ఫిబ్రవరి 12న నామినేషన్ ఉపసంహరణకు తుది గడువని ఫిబ్రవరి 17న పోలింగు ఉదయం 6:30 నుండి మధ్యాహ్నం 3:30 వరకూ ఫిబ్రవరి 17న సాయంత్రం నాలుగు గంటలకు ఓట్ల లెక్కింపు జరపాలని తెలిపారు. ఎన్నికలలో సర్పంచు కు పోటీ చేసే అభ్యర్థులు ఎస్ సి,ఎస్ టి కులస్థుల కు 1500/- వార్డ్ మెంబరుకు 500/- మరియు ఇతర కులస్థుల కులస్థుల 3000/- రూ. నామినేషన్ వేసినపుడు డిపాజిట్ తీసుకోవాలని ఆమె తెలిపారు. పాడేరు నియోజకవర్గానికి సంబంధించి 61 మంది ఆర్ ఒలు, మరియు 61మంది ఎఆర్ ఒలు, మొత్తం 122 మంది మరియు అరకునియోజకవర్గానికి 75మంది ఆర్ ఒలు, 75 మంది ఎఆర్ ఒలు మొత్తం కలిపి 272 మంది ఎన్నికల విధులు నిర్వహి స్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి పి.యస్.కుమార్, డివిజన్ లోని జోనల్ అధికారులు,మండల స్టేషస్ అధికారులు, తాహశీల్దార్ లు, యమ్‌పిడిఒ లు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న 'సైనిక్'

### మద్దతుగా నిలిచిన ఎమ్మెల్సీ బుద్ధ, మాజీ ఎమ్మెల్యే పీలా, చెక్కలన్న



అనకాపల్లి : పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో మామిడిపాలెం సర్పంచ్ పదవికి బరిలోకి దిగిన తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి మాకవరపు సత్యనారాయణ (సైనిక్) ప్రచారాన్ని ప్రారంభించి దూసుకుపోతున్నారు. ఇంటింటికీ వెళ్లి ఈ దపా తనకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం గ్రామంలో ఉపాధి కూలీల విరామ సమయంలో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. అధికార వైసిపి నాయకులు ప్రజలను మోసగిస్తూ నమ్మశక్యం కాని హామీలతో మభ్య పెడుతున్నారన్నారు.

తొలి నుంచి గ్రామ సమస్యలపై పోరాడింది టిడిపి నాయకులేనని గుర్తు చేసారు. ఈ దపా తనకు గ్రామస్థులంతా ఏకమై సర్పంచ్ గా తనని గెలిపిస్తే గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్య పరిష్కారానికి కృసి చేస్తామన్నారు. అయితే గ్రామంలో సైనిక్‌గా పిలువబడే సత్యనారాయణ దేశ సైన్యంలో పని చేసి గొప్ప పోరాట పటిమ కల్గినవారు కావడంతో గ్రామ మంతా సైనిక్ మాటలను విశ్వసిస్తున్నారు. నిస్వార్థపరుడు, స్థానికులకు అందుబాటులో ఉండే వ్యక్తి కావడంతో పాటు టిడిపి సీనియర్ నాయకులు చెక్కలన్నతో పాటు ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రోత్సాహం, ఆశీస్సులు పుష్క లంగా ఉండడంతో సైనిక్ గెలుపు తథ్యమని అంతా భావిస్తున్నారు.

# గౌతమ్‌రెడ్డి ని ఛైర్మన్ గా నియమించడం ఆపరేటర్లకు ఎంతో మేలు

### ఆడారి నాగేశ్వరరావు






అనకాపల్లి : ఏపీ ఎస్ఎఫ్ఎల్ (ఫైబర్ గ్రిడ్ )ఛైర్మన్ గా పూనూరు గౌతమ్ రెడ్డి నియమించడంతో రాష్ట్రంలో ఉన్న కేబుల్ ఆపరేటర్ లకు ఎంతో మేలు జరుగుతుందని కేబుల్ ఆపరేటర్ల రాష్ట్ర జేఏసీ ప్రతినిధి ఆడారి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నూకాంబిక దేవస్థానం సమీపంలో ఉన్న వంశీకృష్ణ ఫంక్షన్ హాలులో జిల్లా కేబుల్ ఆపరేటర్ల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా నాగేశ్వరావు ఆపరేటర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ సమర్థ వ్యక్తి గౌతమ్ రెడ్డికి ఆపరేటర్ గా అనుభవం కలిగి ఉండడంతో ఆపరేటర్ల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకుని వెళ్లి పరిష్కరించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. గౌతమ్ రెడ్డిని ఛైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి వర్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఏ పీ ఎస్ ఎఫ్ ఎల్ ద్వారా ప్రతి గ్రామాన్ని ఇంటర్నెట్ లైబ్రరీగా అభివృద్ధి చేస్తామని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఆపరేటర్లకు సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో మిరియాలు శ్రీరామ్ ,ఏవి నగర్ శ్రీను, అంగ వర్మ ,జానకి రామ్ ,డి శివ, నిర్వాహకులు కె.వి.యస్ ప్రకాష్, పోలమరశెట్టి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## నామినేషన్ మరియూ, పోలింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన

### నర్సీపట్నం డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆథారిటీ ఆఫీసర్, సబ్ కలెక్టర్ ఎన్.మౌర్య



నర్సీపట్నం : గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా నర్సీపట్నం డివిజన్ పరిధిలో పోలింగ్, నామినేషన్ సెంటర్లను బుధవారం నర్సీపట్నం డెప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆథారిటీ ఆఫీసర్,సబ్ కలెక్టర్ ఎన్.మౌర్య ఆకస్మిక తనిఖీ చేశారు. రెండవ విడత (2వ తేదీ నుండి 4వతేదీ) పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో ఎస్ రాయవరం మండలం పెద్ద గుమ్ములూరు, నక్కపల్లి మండలం వెంపాడు, పాయకరావుపేట మండలం నామవరం, నాతవరం మండలం గన్నవరం, మన్యపురాట్ల గ్రామ పంచాయితీ ల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని అనుసరిస్తూ సిబ్బంది ఒకరినొకరు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ ఆయా మండలాల లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టరు మాట్లాడుతూ నామినేషన్ లు దాఖలు చేసే అభ్యర్దులు 4వతేదీ ఆఖరి రోజనీ కానీ అభ్యర్ధులు వారి నామినేషన్లను దాఖలు చేయడానికి చివరి రోజు ఆఖరి నిముషం 5గంల వరకూ ఆలస్యం చేయకుండా వీలైనంత వేగంగా నామినేషన్లను దాఖలు చేయాలని సూచించారు. అదే విధంగా అభ్యర్దులు ఎటువంటి ఒత్తిడులకు, భయాందోళనకు గురికావద్దని ధైర్యంగా నామినేషన్లను దాఖలు చేయాలన్నారు . ఎక్కడ ఎటువంటి సమస్య ఎదురైనా, ఎన్నికల ప్రవర్తనా నియమావళి కి సంబంధించి ఎటువంటి సందేహం వచ్చినా, ఫిర్యాదు చేయాలన్నా సబ్ కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్లు... 7731803255, 8465013255 నంబర్లకు ఫోన్ చేసి సమస్యలను నివృత్తి చేసుకోవాలన్నారు. పర్యటనలో సంబంధిత మండల ఎంపీడీవో లు, తాసిల్దార్ లు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాసుపల్లి జన్మదినం సందర్భంగా

## మెగా మెడికల్ క్యాంపు...

విశాఖపట్నం : ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ జన్మదినం సందర్భంగా స్థానిక 35 వ వార్డు వైసిపి నాయకులు విల్లూరి భాస్కరరావు ఆధ్వర్యంలో పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ ఆలయం వద్ద మంగళవారం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో జరిగిన ఈ మెడికల్ క్యాంపు నకు గొంప భాను సారధ్యం వహించారు.

అనంతరం పాపా హోం లో పిల్లలకు భోజనం, పండ్లు పంపిణీ చేశారు.

### రేఖవానిపాలెం పంచాయితీకి కూడా

# ఎన్నిక నిర్వహించాలి

భీమునిపట్నం : భీమిలి మండలం లో జరుగుతున్న పంచాయితీ ఎన్నికల దృష్ట్యా జనసేన నేతలు గుడివాడ కిరణ్,కొయ్య.శ్రీను, నందిక.రోహిత్ లు భీమిలి మండల ముఖ్య సమాచార అధికారి పర్యవేక్షకులు కె.బి.వి.బి.సి తారామముర్తి ని కలిసి భీమిలి మండల కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 ను ఉపయోగిస్తూ భీమిలి మండలము లో ఎన్ని పంచాయితీలలో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఒక్క రేఖవానిపాలెము పంచాయితీకి మాత్రమే ఎన్నికలు నిర్వహించకపోవడానికి గల కారణాలను తెలియపరచమని...

గుడివాడ.కిరణ్ సమా చార హక్కు చట్టం ద్వారా ఇవ్వాల నీ కోరారు.

# మెరుగైన విద్యుత్ వ్యవస్థ కోసం విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం కృషి చేయాలి

## - ఇంధనశాఖ కార్యదర్శి ఏపీ ట్రాన్స్‌కో సిఎండి నాగులాపల్లి శ్రీకాంత్





విశాఖపట్నం : రాష్ట్రంలోని అన్ని రకాల వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకుగాను ఏపీ విద్యుత్ రంగంలోని విజిలెన్స్ విభాగంలో పనిచేసే సిబ్బంది తమ వంతు కృషి చేయాలని ఇంధన శాఖ కార్యదర్శి, ఏపీ ట్రాన్స్కో సి.ఎం.డి నాగులాపల్లి శ్రీకాంత్ సూచించారు. బుధవారం విజయవాడలోని వీటీపీఎస్ శిక్షణా సంస్థలో ఏపీ ట్రాన్స్కో తోపాటు ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి విజిలెన్స్ ఎంక్వైరీ మరియు డిసిప్లినరీ ప్రొసీడింగ్స్ అంశాలపై ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్కో విజిలెన్స్ జెయండి కర్రి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఫిర్యాదు మొదలుకొని నివేదిక రూపొందించే వరకు గత ఏడాది విజిలెన్స్ సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. ప్రస్తుతం ప్రాథమిక విచారణ, సంస్థాపరమైన విచారణ, సమగ్ర విచారణ, నివేదిక రూపకల్పన, శిక్షణ, యాక్షన్ టేకెన్ రిపోర్టు తదితర అంశాలపై విజిలెన్స్ విభాగంలోని పర్సనల్ ఆఫీసర్ మొదలుకొని సూపరెంటెండెంట్ ఇంజనీర్ వరకు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం విజిలెన్స్ విభాగంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్స్ పి శ్రీనివాసరావు, కె తిరుపతి, డీపీఈ ఈఈ పి శ్రీదేవి, కంచరపాలెం ఏడిఈ సిహెచ్ కోటేశ్వర రావు, NSTL ఏఈ డీవీల్ కుమార్, చోడవరం ఏఈ బి మల్లు నాయుడు లకు ఇంధన శాఖ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్, జెయండి కర్రి వెంకటేశ్వరరావు ప్రశంసాపత్రాలను అందజేశారు.

# విశాఖ సర్కిల్ -1 కార్మిక శాఖ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

### పలు పెండింగ్ దస్త్రాలను గుర్తించిన అధికారులు

### వరస ఫిర్యాదులతో 'సర్ప్రైజ్' తనిఖీలు చేపట్టిన ఏసీబీ అధికారులు



కంచరపాలెం : విశాఖ సర్కిల్ -1 పరిధి అక్కయ్యపాలెం కూడలి వద్ద నున్న కార్మిక శాఖ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు 'సర్ప్రైజ్' తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు కార్యాలయంలో ఉన్న ప్రతి రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈసందర్భంగా ఏసీబీ డిఎస్పి రంగరాజు మీడియాతో మాట్లడుతూ సర్కిల్-1 కార్మిక శాఖ కార్యాలయంలో అధికారులు కార్యాలయంలో వివిధ పనులు పై దరఖాస్తు చేసిన అదికారులు జాప్యం చేయటం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తుందని తమ దృష్టికి వచ్చిందన్నారు.

ముఖ్యంగా కార్మికుడు ధ్రువపత్రం (లేబర్ సర్టిఫికెట్) దరఖాస్తు కార్మికునికి 15 లేక 20 రోజుల వ్యవథిలో ధృవ పత్రం అందించాల్సి వున్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ మేరకు కార్యాలయంలో 2019 సెప్టెంబర్ నుండి పలు ఫైలులు పెండిగ్ లో ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు.

ఇంక పూర్తి స్థాయిలో తనిఖీ లు నిర్వహించి నివేదికకు అనుగుణంగా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# మాది శాంతికాముక దేశం.. భారత్‌తో యుద్ధం కోరుకోం : పాక్ ఆర్మీ చీఫ్

ఇస్లామాబాద్: భారత్‌తో ఎప్పుడూ కయ్యానికి కాలుదువ్వే దాయాది దేశం పాకిస్తాన్ ఉన్నట్టుండి మనసు మార్చుకుంది. ఎన్నడూ లేనిది కొత్తగా శాంతి వచనాలు వల్లించింది. తమది శాంతికాముక దేశమని, తాము భారత్‌తో యుద్ధాన్ని కోరుకోవడం లేదని ఏకంగా పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఖమర్ జావేద్ బాజ్వా ప్రకటించారు.

ఇరుదేశాలూ శాంతియుతంగా కలిసి సాగాలన్నదే తమ అభిమతమని శాంతి వచనాలు పలికారు. పాకిస్థాన్ వైమానికదళానికి సంబంధించి రావల్పిండిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రపంచంలోని అన్ని దేశాలకూ శాంతిహస్తాన్ని చాచాల్సిన సందర్భం ఆసన్నమైనదని జావేద్ బజ్వా వ్యాఖ్యానించారు.

అయితే దీన్ని ఎవరూ పాకిస్థాన్ బలహీనతగా భావించవద్దని, తన ప్రకటనకు పెడార్థాలు తీయవద్దని కోరారు. ఏ దేశం యుద్ధాన్ని కోరుకోవడం లేదని, కేవలం అభివృద్ధిని కోరుకుంటున్నాయని చెప్పిన బజ్వా.. కశ్మీర్ అంశాన్ని ఇరుదేశాలు శాంతియుతంగా పరిష్కరించుకుంటే బాగుంటుందని సూచించారు. జమ్ముకశ్మీర్ ప్రజల అభీష్టం మేరకు కశ్మీర్ సమస్యను రెండు దేశాలూ సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు.

కయ్యాలకు కాలు దువ్వడం కంటే పరస్పర గౌరవానికే తాము అత్యధిక ప్రాధాన్యమిస్తామని పాక్ ఆర్మీ చీఫ్ బజ్వా సన్నాయి నొక్కులు నొక్కారు. తాము ఇదే ఆదర్శానికి కట్టుబడి ఉంటామని, ప్రపంచ దేశాలకు స్నేహ హస్తం చాచుతామని మరోసారి వింత రీతిలో చిలుక పలుకులు పలికారు.

# గీతం ఆసుపత్రిలో నేడు మహిళలకు ఉచిత కేన్సర్ స్కీనింగ్

విశాఖపట్నం : ప్రపంచ కేన్సర్ దిన సందర్భంగా ఫిబ్రవరి 4వ తేదీన గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (జిమ్ సర్) ఆస్పత్రి గైనకాలజీ విభాగంలో గీతం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా సంపూర్ణ కేన్సర్ స్కీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కార్యదర్సి డాక్టర్ సురేఖ తెలిపారు.

గీతం ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో గురువారం ఉదయం 10 గంటల నుంచి ఈ పరీక్షలు జరుపుతామన్నారు. కేన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించగలిగితే సంపూర్ణంగా చికిత్స ద్వారా నయం చేయవచ్చునని ఆమె పేర్కొన్నారు.

మహిళలలో వివిధ కేన్సర్ కేసులు పెరుగుతున్న నేపద్యంలో ప్రత్యేకంగా ఈ శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని దీనిని ప్రతి ఒక్కరు వినియొగించుకోవాలని కోరారు.

# వర్సిటీ వీసీతో సమావేశమైన దళిత సంఘాల ప్రతినిధులు

## - వర్సిటీ ప్రగతికి తమవంతు సహకారం అందిస్తాం



ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో దళిత సంఘాల నాయకులు బుధవారం సమావేశమయ్యారు. ముదుగా ఏయూకు వీసీగా నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసి వీసీ ప్రసాద రెడ్డిని సత్కరించారు. విశ్వవిద్యాలయంలో దళిత, బడుగు, బలహీన వర్గాలకు సంపూర్ణ న్యాయం జరిగే దిశగా కృషిచేయాలని కోరారు. విశ్వవిద్యాలయం ప్రగతికి తమవంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు వ్యవస్థాపకులు కె.బి.ఆర్ అంబేద్కర్, పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గంజి చింతయ్య, దళిత లిబరేషన్ ఆర్గనైజేషన్ ఉత్తరాంధ్ర జిల్లా కార్యదర్శి బుంగ రాజు, రమాబాయి అంబేద్కర్ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అద్యక్షుడు ఎన్.రమణ, ఎస్సీ సంక్షేమ సంఘం విశాఖ అర్బన్ అద్యక్షులు అద్దల జనార్ధన రావు, ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీబీసీ ఛానెల్‌కు హెచ్‌ఆర్ పాలసీ : టీటీడీ



తిరుపతి: శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్‌కు తొలిసారి హెచ్‌ఆర్ పాలసీని ఆమోదిస్తూ ఎస్వీబీసీ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీ నుండి కన్నడ, హిందీ ఛానళ్ల ప్రసారాల ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు టీటీడీ ఆదేశాలు జారీ చేసింది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోని ఈవో కార్యాలయంలో బుధవారం ఎస్వీబీసీ బోర్డు సమావేశం జరిగింది. భక్తులకు మరింత మెరుగ్గా ప్రసారాలు అందించేందుకు హెచ్‌డి ఛానల్ ప్రారంభానికి అవసరమైన పరికరాల కొనుగోలుకు అంచనాలు రూపొందించాలన్నారు. ఎస్వీబీసీ రేడియో ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

రాబోవు సంవత్సరానికి సంబంధించిన కార్యక్రమాల ప్రణాళిక రూపొందించాలని, వీటిలో భక్తితోపాటు సంగీతం, సాహిత్యానికి ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు. ఇంకా వెలుగులోకి రాని తాళ్లపాక అన్నమయ్య అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ సాహిత్యం, శ్రీ పురందరదాసుల కీర్తనలను పరిష్కరించి ఎస్వీబీసీ ద్వారా భక్తులకు చేరువ చేయాలని టీటీడీ ఈఓ సూచించారు. ఎస్వీబీసీ సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేసి ధర్మప్రచార కార్యక్రమాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎస్వీబీసీ ప్రారంభం నుంచి హెచ్‌ఆర్ పాలసీ లేనందువల్ల ఆ విషయంపై బోర్డు సుదీర్ఘ చర్చ జరిపి ఆమోదించింది.

### స్వచ్ఛ సర్వేక్షణ్ - 2021లో భాగంగా

# వీధి నాటిక ప్రదర్శన



విశాఖపట్నం : మహా విశాఖనగర పాలక సంస్థ అధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ - 2021లో భాగంగా బుధవారం, మూడవ జోన్ లో 23, 24 వార్డులలోని రెల్లి వీధి, పంజా జంక్షన్, విక్టోరియా ఆసుపత్రి, ఫిషింగ్ హార్బర్ ప్రాంతాలలో రసజ్ఞ సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో వీధి నాటికలను ప్రదర్శించారు. ప్లాస్టిక్ వినియోగించడం వలన మానవాళికి ఎంత నష్టం జరుగుతుందో, ఈ ప్రదర్శన ద్వారా ఆయా ప్రాంత ప్రజలకు వివరించారు. కారుచవుకగా లభించే ప్లాస్టిక్ ను వినియోగించి, వాటిని కాలువలలో పడివేయడం వలన కాలువలు పూడిక పోయి, మురుగు నీరు వెళ్ళుటకు అంతరాయం కలుగుతుందని, ప్లాస్టిక్ భూమిలో కలయుటకు కొన్ని వేల సంవత్సరాలు పడుతందని, ప్లాస్టిక్ ఉన్న చోట మొక్కలు కూడా మొలకెత్తవని, కాలువల ద్వారా నదులు, సముద్రంలో ప్లాస్టిక్ కలసి నందున జల జీవరాసులు అంతమొందే ప్రమాదం ఉందని ఈ నాటిక ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో రసజ్ఞ సాంస్కృతిక సేవా సమితి రచయిత, దర్శకులు, తోటి కళాకారులు, ఆయా వార్డుల శానిటరీ ఇన్ స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది, ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

చదవండి
చదివించండి
విజయభాను

# మార్చి నెలాఖరు నాటికి ప్రైవేట్ మార్కెట్‌లో కొవిడ్-19 వ్యాక్సిన్

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ ప్రక్రియ మందకొడిగా సాగుతుండటంతో మార్చి నెలాఖరు లేదా ఏప్రిల్ నాటికి వ్యాక్సినేషన్‌ను ప్రైవేట్ మార్కెట్‌లో అనుమతించేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టేందుకు అనుకున్న దానికంటే ముందుగానే వ్యాక్సిన్లను ప్రైవేట్ మార్కెట్‌లో అందుబాటులో ఉంచేందుకు కసరత్తు సాగుతోందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ) ఆమోదం ప్రకారం కొవిడ్-19 వ్యాక్సిన్లు ఆరునెలల వరకూ నిల్వ చేసేందుకు అనువుగా ఉంటాయి. కొవిడ్-19 వ్యాక్సిన్‌పై ప్రజల్లో నెలకొన్న భయాందోళనలు, అపోహలను తొలగించేందుకు పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నా వ్యాక్సినేషన్ ప్రక్రియ అనుకున్నంత ముమ్మరంగా సాగకపోవడంతో వీలైనంత త్వరగా ప్రైవేట్ మార్కెట్‌లోకి అనుమతించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. కాగా, భారత్‌లో ఇప్పటివరకూ ఆక్స్‌ఫర్డ్-ఆస్ట్రాజెనెకాల భాగస్వామ్యంతో సీరం ఇనిస్టిట్యూట్‌లో తయారైన కొవిషీల్డ్, హైదరాబాద్‌కు చెందిన భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన కొవ్యాగ్జిన్ వ్యాక్సిన్ల వాడకానికి డీసీజీఐ అనుమతించింది.



శ్రీ రామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణం కొరకు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు రూ 2,00,000/ - (రెండు లక్షల రూపాయలు) చెక్కును రాష్ట్రీయ స్వయం సేవక్ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రచారక్ జనార్ధజీ కి మరియు ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి సభ్యులు పివిఎన్ మాధవ్ కు చెక్కును తన వంతుగా చొక్కాకుల వెంకట్రావు తన నివాసంలో అందజేశారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com